తెలుగు దినపత్రిక
# సిరి
People's Voice
వార్త పత్రిక
RNI TG TEL/ 26/A0381
25-04-2026
శనివారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 85
PUBLISHED FROM HYDERABAD
పేజీలు-8 వెల:రూ.4 /–

## పటాన్‌చెరులో ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై సమీక్ష..



- వారంలోగా మ్యాపింగ్ పూర్తి చేయాలని ఆదేశాలు

**రామచంద్రపురం,(పటాన్‌చెరు), ఏప్రిల్ 24,(సిరి న్యూస్):**

పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (SIR) కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్ర అడిషనల్ సీఈఓ వాసం వెంకటేశ్వర్ రెడ్డి (IAS) సమీక్ష నిర్వహించారు. పటాన్‌చెరు ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఎన్నికల అధికారులు, తహసీల్దారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ సీఈఓ అధికారులు కీలక ఆదేశాలు జారీ చేశారు. పట్టణ ప్రాంతాల్లో మ్యాపింగ్ ప్రక్రియ నెమ్మదిగా సాగుతోందని పేర్కొంటూ, వారం రోజుల్లోగా మ్యాపింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు.

మిగతా 4వ పేజీలో..



2

## శంకర్ గౌడ్ మృతి విషాదకరం

- ఈ బలిదానం తీవ్రంగా కలచివేసింది
- మాజీ మంత్రి హరీష్ రావు ఆవేదన



2

## ఆర్టీసీ కార్మికులకు రేవంత్ తీరని ద్రోహం

- సర్కారు నిర్లక్ష్యమే శంకర్ గౌడ్‌ను బలితీసుకుంది

# ఆర్టీసీ సమ్మెకు బలైన శంకర్‌గౌడ్



పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం
చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి
సీఎం రేవంత్ సంతాపం, మంత్రి పొన్నంల సంతాపం

**హైదరాబాద్, ఏప్రిల్ 24 సిరి న్యూస్:**

ఆర్టీసీ సమ్మెపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించిన నర్సంపేట డిపో ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్(55) హైదరాబాద్ అపోలో హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతిచెందారు. అపోలో హాస్పిటల్‌లో శంకర్ గౌడ్ మృతదేహానికి పోస్టుమార్టం పూర్తయింది. బంధువులకు శంకర్ గౌడ్ మృతదేహాన్ని అప్పగించగా. స్వస్థలానికి తరలించారు. వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపోకు చెందిన డ్రైవర్ శంకర్‌గౌడ్ గురువారం పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్న విషయం తెలిసిందే. రెండోరోజు సమ్మెలో భాగంగా గురువారం

మిగతా 2వ పేజీలో..

## శంకర్ గౌడ్ అంత్యక్రియల్లో ఉద్రిక్తత

- ముత్తోజీపేట చేరిన కేంద్ర మంత్రి బండి సంజయ్
- మృ తదేహాన్ని నర్సంపేట డిపోకు తరలించాలని కోరిన కుటుంబీకులు
- నివాళి అర్పించే అవకాశాన్ని కల్పించాలని కోరిన కార్మికులు
- రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలున్నందున ససేమిరా అన్న పోలీసులు
- పోలీసుల తీరుపై కేంద్ర మంత్రి ఆగ్రహం



2

## కొత్త డిస్కామ్ కోటి అనుమానాలు !

విధానాలపై స్పష్టతలేదు విధులు ఎలా సాధ్యం

- 99 విద్యుత్ సంస్కరణల్లో ఉద్యోగ బద్రతుంది
- ఉద్యోగుల అనుమానాల నివృత్తి చేస్తూ చట్టం సైతం ఏర్పాట్లయింది.
- అసలు ఈ డిస్కామ్ ఏర్పాటు ఎందుకు
- వినియోగదారులకు ఒనగూరే ప్రయోజనం ఏంటి ?



3



## కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులకు భారీ ఊరట

- హైకోర్టు కీలక తీర్పు – కేసులన్నీ కొట్టివేత
- ట్యాంక్‌బండ్ ఘటనపై నిందితుల జాబితా నుంచి విముక్తి
- దీర్ఘకాల న్యాయ పోరాటానికి ముగింపు

**హైదరాబాద్, ఏప్రిల్ 24 సిరి న్యూస్:**

2011లో జరిగిన మిలియన్ మార్చ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్

మిగతా 2వ పేజీలో..




## 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

8,500 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
ఇప్పటికే 5,000 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
కొనుగోలు కేంద్రాలలో మౌలిక సదుపాయాలు
ఎప్పటికప్పుడు ధాన్యాన్ని తరలించేందుకు రవాణ వసతి
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 24 సిరి న్యూస్:**

రబీ సీజన్‌లో ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే 20 జిల్లాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం

మిగతా 3వ పేజీలో..





3

## కవిత కొత్తపార్టీ ఆవిర్భావం నేడు

## టికెట్ ఏదైనా యాప్ ఒక్కటే

- మీ టికెట్ యాప్ ద్వారా సరళమైన సేవలు

**హైదరాబాద్, సిరి న్యూస్:**

వీకెండ్ సరదాగా ఫ్యామిలీతో బయటకు వెళ్లాలనుకుంటున్నారా.. మెట్రోలో ప్రయాణం... టెంపుల్ విజిట్, ఏదైనా పార్క్.. లేదంటే

మిగతా 3వ పేజీలో..






3

## ఎంఎస్‌పీ భారాన్ని రాష్ట్రాలపై మోపొద్దు

'మద్దతు' ప్రకటించిన పంటలన్నింటినీ కేంద్రమే కొనాలి
వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల డిమాండ్
ఖరీఫ్‌కు అందుబాటులో ఉంచాల్సిన విత్తనాలపై సమీక్ష



## తెలంగాణలో ఐపీఎస్ అధికారుల బదిలీలు

- కీలక పోస్టుల్లో మార్పులు
- పలువురు ఉన్నతాధికారులకు కొత్త బాధ్యతలు
- విజిలెన్స్, ఇంటెలిజెన్స్ విభాగాల్లో కీలక నియామకాలు
- పోలీసు వ్యవస్థలో పునర్వ్యవస్థీకరణ

3



2

## శంకర్ గౌడ్ ఆత్మహత్య బాధాకరం

ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే
కేంద్ర మంత్రి బండి సంజయ్

# ఆర్టీసీ సమ్యలపై ప్రభుత్వం సానుకూలం

- సమ్మెపై జెఎసితో మంత్రుల చర్చలు
- ఆర్టీసీని బలోపేతం చేద్దామన్న భట్టి

**హైదరాబాద్, ఏప్రిల్ 24 సిరి న్యూస్:**

ఆర్టీసీ సమ్మెపై చర్చలు కొలిక్కి వచ్చినట్లేనని భావిస్తున్నారు. ప్రభుత్వం కూడా కార్మికుల పట్ల సానుకూలతతో ఉన్నట్లు సమాచారం. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన సచివాలయంలో ఆర్టీసీ జేఏసీ నేతలతో మంత్రుల బృందం భేటీ కొనసాగుతోంది. ఈ సమావేశంలో మంత్రులు

మిగతా 2వ పేజీలో..





3

## హోం శాఖ ముఖ్య కార్యదర్శిగా శిఖాగోయల్

- ఏడుగురు ఐపీఎస్‌ల బదిలీలు

## ఆర్టీసీ సమ్యలపై ప్రభుత్వం సానుకూలం

**మొదటిపేజీ తరువాయి**

పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ డ్రైవర్ శంకర్ గౌడ్ మంత్రి చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఇలాంటి విషాదకర ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు.ఆర్టీసీని మనం బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉంది. బీఆరఎస్ పాలనలో ఆర్టీసీ చిన్నాభిన్నమైంది. అప్పటి పాలకులు ఎంత కఠినంగా వ్యవహరించారో మీకందరికీ తెలుసు. గత పాలకుల మాదిరిగా మేము వ్యవహరించబోం. ఆర్టీసీకి సంబంధించిన పాలన, విధానపరమైన నిర్ణయాలపై చర్చిద్దాం.కార్మికుల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించు కుందామని భట్టి




అన్నారు. మొత్తం 32 డిమాండ్లను జేఏసీ నేతలు మంత్రుల ముందు ఉంచారు. ఇప్పటికే 29 డిమాండ్లపై సానుకూలంగా ఉన్నామని మంత్రి పొన్నం ప్రకటించిన నేపథ్యంలో.. మూడు కీలక డిమాండ్లపై మంత్రులు, జేఏసీ నేతలు చర్చిస్తున్నారు. ప్రభుత్వంలో విలీనం, కార్మిక సంఘాలకు గుర్తింపు, పీఆర్సీపై చర్చలు కొనసాగుతున్నాయి. ఆర్టీసీ బోర్డు పరిధిలోని సమస్యలను యాజమాన్యం, ఉద్యోగులు పరిష్కరించుకోవాలని.. ప్రభుత్వ పరిధిలోని అంశాలను పరిష్కరిస్తామని మంత్రులు తెలిపారు.

## శంకర్ గౌడ్ మృతి విషాదకరం

- **ఈ బలిదానం తీవ్రంగా కలచివేసింది**
- **మాజీ మంత్రి హరీష్ రావు ఆవేదన**

**హైదరాబాద్, ఏప్రిల్ 24 సిరి న్యూస్:**

ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు స్పందించారు. శంకర్ గౌడ్ ఆత్మ బలిదానం తీవ్రంగా కలిచివేసిందంటూ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా మాజీ మంత్రి పోస్ట్ చేశారు. శంకర్ గౌడ్ మృతికి సీఎం రేవంత్ రెడ్డిదే బాధ్యత అని అన్నారు. శంకర్ గౌడ్ అమరుడైన రోజును అపాయింటెడ్ డేగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. 'ఆర్టీసీ కార్మిక సోదరుడు శంకర్ గౌడ్ ఆత్మబలిదానం తమ హృదయాలను తీవ్రంగా కలిచివేసింది.. సంస్థను కాపాడేందుకు, కార్మికుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన శంకర్ గౌడ్‌కు తమ ఘన నివాళులు. హక్కుల సాధన కోసం సంఘటితంగా పోరాడాలి తప్ప, ఇలాంటి ఆత్మ బలిదానాలకు ఎవరూ ఒడిగట్టవద్దని హృదయపూర్వకంగా మనవి చేస్తున్నాం. శంకర్ గౌడ్ మృతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే బాధ్యత. ప్రభుత్వ అలసత్వం, నిర్లక్ష్యం వల్ల ఇలాంటి పరిస్థితి వచ్చింది. అధికారంలోకి రాగానే ఆర్టీసీ విలీన ప్రక్రియను పూర్తి చేస్తామని, ఇతర అన్ని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి మాట తప్పడం వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు కూడా అమలు చేయకుండా ఇంకెన్నాళ్లు కాలం గడుపుతావు రేవంత్ రెడ్డి? ఇలా ఎంత మందిని బలి తీసుకుంటావు అని ప్రశ్నించారు. ఆర్టీసీ కార్మికుల న్యాయమైన ఆవేదనను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు ప్రారంభించి, కార్మికుల్లో విశ్వాసం కల్పించాలన్నారు. ఆర్టీసీ కార్మిక సోదరుల్లారా.. మీ పోరాటానికి మేమంతా అండగా ఉన్నాం.. అధైర్యానికి లోనుకాకండి. కలిసికట్టుగా, న్యాయబద్ధంగా పోరాడి మన హక్కులను సాధించుకుందాం.. ఎలాంటి తొందరపాటు చర్యలకు పాల్పడవద్దని మరోసారి మనవి చేస్తున్నాం.. జోహార్ శంకర్ గౌడ్' అంటూ హరీష్ రావు పోస్ట్ చేశారు.

## ఆర్టీసీ కార్మికులకు
# రేవంత్ తీరని ద్రోహం

**హైదరాబాద్, ఏప్రిల్ 24 సిరి న్యూస్:**

ఆర్టీసి డ్రైవర్ శంకర్ గౌడ్‌ది ఆత్మహత్య కాదు.. అది ముమ్మాటికీ రేవంత్ సర్కారు చేసిన హత్యే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రెండున్నరేళ్లుగా సీఎం రేవంత్ ఆర్టీసి కార్మికులకు చేస్తున్న తీరని ద్రోహాన్ని తట్టుకోలేకే శంకర్ గౌడ్ బలవన్మరణానికి పాల్పడ్డారన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణకు, తోటి కార్మికుల హక్కుల సాధనకు ప్రాణత్యాగానికి సిద్ధపడ్డ శంకర్ గౌడ్ పార్థివదేహాన్ని నర్సంపేట డిపో వద్దకు తీసుకెళ్లి నివాళులర్పించేందుకు కూడా అనుమతించకపోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని కేటీఆర్ మండిపడ్డారు. పుట్టెడు దుఖంలో ఉన్న శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులకు అండగా నిలిచిన బీఆరఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితోపాటు, బీఆరఎస్ నేతలు, ఆర్టీసీ కార్మికులు, కార్మిక సంఘాల నేతలను నర్సంపేటలో అరెస్టు చేయడం దారుణమన్నారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో అక్రమంగా అరెస్టు చేసిన వారందరినీ బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కారు రాక్షసత్వం వల్ల కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్న శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల పరిహారం చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అలాగే శంకర్ గౌడ్ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి అన్నివిధాలా ఆదుకోవాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తున్నా కనీసం సోయి లేని సర్కారు అంతులేని నిర్లక్ష్యం వల్లే ఇవాళ ఉద్యమం నాటి దృశ్యాలు, ఆత్మబలిదానాలు చోటుచేసుకునే పరిస్థితులు చూస్తున్నామని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల వేళ సవాలక్ష హామీలిచ్చిన రేవంత్ రెడ్డి కనీసం ఒక్కటంటే ఒక్కటి కూడా నెరవేర్చకపోవడంతోనే ఆర్టీసీ కార్మిక లోకం ఇవాళ తీవ్ర నిరాశానిస్పృహల్లో కొట్టుమిట్టాడుతోందని ఆయన అన్నారు. ఆర్టీసీని నిర్వీర్యం చేసే కుట్రలను ఇకనైనా మానుకుని కార్మికులతో చర్చలు జరిపి, ఇచ్చిన హామీలను, న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఒకేరోజు ముగ్గురు ఆర్టీసీ డ్రైవర్లు ఆత్మహత్యా యత్నాలు చేసిన సంఘటన తెలంగాణ చరిత్రలో ఓ చీకటి రోజుగా మిగిలి పోతుందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ సర్కారులో కనీసం చలనం లేకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఆర్టీసీ కార్మిక సోదరుల్లారా.. దయచేసి మనోధైర్యాన్ని కోల్పోకండి. పోరాటాలకు బీఆరఎస్ పార్టీ పూర్తిస్థాయిలో అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. ఈ నిరంకుశ కాంగ్రెస్ సర్కారు, ఈ అసమర్థ ముఖ్యమంత్రి మెడలు వంచి ఆర్టీసీ కార్మికుల న్యాయమైన హక్కులను సాధించే వరకూ మనమంతా సంఘటితంగా ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు.

## మిలియన్ మార్చ్ కేసులో
## కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులకు భారీ ఊరట

**మొదటిపేజీ తరువాయి**

ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావులకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై జరిగిన ఈ ఘటనకు సంబంధించి నమోదైన కేసులను హైకోర్టు పూర్తిగా కొట్టివేసింది. మిలియన్ మార్చ్ సందర్భంగా ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆ సమయంలో పోలీసులు పలు కేసులు నమోదు చేసి, కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులను కూడా నిందితులుగా చేర్చారు. ఈ కేసులు దీర్ఘకాలంగా న్యాయస్థానాల్లో విచారణలో కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టులో కీలక వాదనలు వినిపించారు. సంఘటనలతో తమకు ప్రత్యక్ష సంబంధం లేదని, రాజకీయ కారణాలతోనే కేసుల్లో తమ పేర్లు చేర్చారని వివరించారు. ఆధారాలు లేకుండా కేసులు నమోదు చేయడం అన్యాయమని పేర్కొన్నారు. వాదనలు, పత్రాలను పరిశీలించిన హైకోర్టు న్యాయస్థానం ఆరోపణలకు తగిన ఆధారాలు లేవని తేల్చింది. దీంతో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులపై నమోదైన కేసులను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. ఈ నిర్ణయం వారికి గణనీయమైన ఉపశమనాన్ని కలిగించింది. దీంతో సంవత్సరాలుగా కొనసాగుతున్న న్యాయపరమైన వ్యవహారం ముగిసినట్లయింది. ఈ కేసులు రాజకీయంగా కూడా ప్రాధాన్యత సంతరించుకున్న నేపథ్యంలో హైకోర్టు తీర్పు చర్చనీయాంశంగా మారింది. ఈ తీర్పు తర్వాత బీఆర్ఎస్ వర్గాల్లో సంతృప్తి వ్యక్తమవుతుండగా, రాజకీయంగా కూడా ఈ పరిణామం ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఆర్టీసీ సమ్మెకు బలైన శంకర్‌గౌడ్

**మొదటిపేజీ తరువాయి**

రాష్ట్రంలోని అనేకచోట్ల కార్మికులు నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలోనే నర్సంపేట ఆర్టీసీ డిపో ఎదుట కార్మికులు నిరసన చేపట్టగా శంకర్‌గౌడ్ శరీరంపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నారు. ఆయనను వెంటనే వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించారు. అప్పటికే 80 శాతం కాలినగాయాలు కావడంతో హైదరాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున మృతిచెందారు. మరోవైపు శంకర్ గౌడ్ బలవన్మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని, ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ధైర్యం, మనోబలం కలగాలని ప్రార్థించారు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం ఆ కుటుంబాన్ని దు:ఖసాగరంలో ముంచిందని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరుపుతున్నదని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నాలు చేస్తున్నదని గుర్తు చేశారు. శంకర్ గౌడ్ మృతి పట్ల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి పభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఆర్టీసీ కార్మికులు ఆందోళన చెందవద్దని, క్షణికావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు.

**మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి**

ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఒక కుటుంబానికి ఆధారమైన వ్యక్తిని కోల్పోవడం ఎంతటి బాధో మాటల్లో చెప్పలేం.. వారి కుటుంబానికి ఈ దుఃఖ సమయంలో ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుంది అని తెలిపారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం కలగాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానన్నారు. ఇలాంటి సమయంలో ఆర్టీసీ సోదరులు ఆవేశానికి లోనవ్వకుండా ముందుకు సాగాలని కోరారు. క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు మరిన్ని కుటుంబాలను బాధలోకి నెట్టకూడదు.. మీ సమస్యలు మా సమస్యలే.. మీ బాధ మా బాధే.. ఆర్టీసీ కుటుంబం సురక్షితంగా, బలంగా ఉండాలని తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది.. మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్చల ద్వారా శాశ్వత మార్గం కనుగొనేందుకు సిద్ధంగా ఉంది.. ఈ క్లిష్ట సమయంలో మీరు ధైర్యంగా ఉండాలి.. ప్రభుత్వం మీతోనే ఉంది అని సీతక్క స్పష్టం చేశారు.

**బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ సంతాపం**

ఆర్టీసీ డ్రైవర్ శంకర్‌గౌడ్ మరణించడం పట్ల బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ సంతాపం తెలిపారు.



ఆర్టీసీ కార్మికులు తమ డిమాండ్లను ఆమోదించాలని సమ్మె చేస్తున్న తరుణంలో నర్సంపేట డిపోకు చెందిన డ్రైవర్ శంకర్‌గౌడ్ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించి చికిత్స పొందుతూ తన ప్రాణాలను కోల్పోవడం విషాదకరం. ఆయన మృతిపట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని తెలిపారు. శోకంలో మునిగిన ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని పార్థిస్తున్నానన్నారు. ఎవరూ ఈ రకమైన చర్యలకు పాల్పడి తమ కుటుంబాలకు అన్యాయం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. శంకర్‌గౌడ్ మృతి వార్త తెలిసిన రాష్ట్ర ప్రభుత్వం మంత్రుల కమిటీ ద్వారా చర్చలు జరుపుతోందని, వారి డిమాండ్‌లను పరిష్కరించడానికి ఒక పరిష్కారం లభిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నానన్నారు. శంకర్‌గౌడ్ కుటుంబాన్ని వెంటనే ఆదుకోవడానికి ఎక్స్‌గ్రేషియాతోపాటు ఇతర చర్యలను ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

**శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులకు మంత్రి పొన్నం పరామర్శ**

అంతకుముందు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న శంకర్‌గౌడ్‌ను రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చూసి వెళ్లారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామన్నారు. ఆర్టీసీ కార్మికులు ఎవరూ అధైర్యపడవద్దని, మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని, ఎవరూ అఘాయిత్యాలకు పాల్పడవద్దని మరోసారి విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఆర్టీసీ కార్మికులు మా కుటుంబ సభ్యులే.. మేమూ కిందిస్థాయి కార్మికవర్గం నుండి వచ్చిన వాళ్ళమే. కార్మికులకు అండగా ఉంటాం అని తెలిపారు. గతంలో సమ్మెలు జరిగితే పదుల సంఖ్యలో చనిపోయినా ఏ ఒక్క మంత్రీ వచ్చి కనీసం చూసి కూడా పోలేదన్నారు. కార్మికుల పట్ల తమ ప్రభుత్వానికి బాధ్యత ఉందని, వాళ్ళు తమ సోదరులు.. వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# శంకర్ గౌడ్ అంత్యక్రియల్లో ఉద్రిక్తత

- **ముత్తోజీపేట చేరిన కేంద్ర మంత్రి బండి సంజయ్**
- **మృ తదేహాన్ని నర్సంపేట డిపోకు తరలించాలని కోరిన కుటుంబీకులు**
- **నివాళి అర్పించే అవకాశాన్ని కల్పించాలని కోరిన కార్మికులు**
- **రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలున్నందున ససేమిరా అన్న పోలీసులు**
- **పోలీసుల తీరుపై కేంద్ర మంత్రి ఆగ్రహం**
- **ప్రభుత్వ ఆదేశాలతో శంకర్ గౌడ్ కుటుంబం, జేఏసీ నాయకులతో చర్చలు**
- **ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ**
- **ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను పరిష్కరిస్తామని భరోసా**
- **శాంతించిన కుటుంబ సభ్యులు, జేఏసీ నేతలు**
- **మొదలైన శంకర్ గౌడ్ అంత్యక్రియలు**



**నర్సంపేట, ఏప్రిల్ 24 సిరి న్యూస్ :**

ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ అంత్యక్రియల్లో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. శంకర్ గౌడ్ భౌతిక కాయాన్ని నర్సంపేట ఆర్టీసీ డిపోకు తరలించాలన్న కుటుంబ సభ్యుల, ఆర్టీసీ కార్మికుల విజ్ఞప్తిని పోలీసులు తిరస్కరించడంతో తీవ్ర ఆందోళన మొదలైంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శంకర్ గౌడ్ భౌతిక కాయానికి నివాళి అర్పించేందుకు నర్సంపేట మండలం ముత్తోజీపేటలోని ఆయన నివాసానికి వచ్చారు. తమ విజ్ఞప్తిని పోలీసులు పట్టించుకోవడం లేదని కుటుంబీకులు చెప్పడంతో రంగంలోకి దిగిన కేంద్ర మంత్రి పోలీసులతో మాట్లాడారు. నర్సంపేట డిపోలో 22 ఏళ్లపాటు శంకర్ గౌడ్ సేవలందించినందున ఆ డిపో వద్దకే భౌతిక కాయాన్ని తరలించి ఆయనను కడసారి చూసి నివాళలర్పించే అవకాశాన్ని సహచర ఆర్టీసీ కార్మికులను అనుమతించాలని కోరారు. నర్సంపేట డిపోకు తరలిస్తే శాంతిభద్రతలు తలెత్తుతాయని, ముత్తోజీపేటలోనే త్వరగా అంత్యక్రియలు జరపాలని ప్రభుత్వ ఆదేశాలున్నాయని పోలీసులు చెప్పారు. దీంతో సంజయ్ పోలీసులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం మానవత్వం లేకపోతే ఎట్లా.. కుటుంబ సభ్యుల విజ్ఞప్తిని, సహచర కార్మికుల ఆకాంక్షను పట్టించుకోకపోతే ఎట్లా అని ప్రశ్నించారు. లా అండ్ ఆర్డర్ బాధ్యత రాకుండా నేను చేసుకుంటా.. డెడ్‌బాడీని నర్సంపేట డిపోకు తీసుకెళ్లేందుకు అనుమతించండి అని చెప్పారు. అయినా పోలీసులు ససేమిరా అనడంతో శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులు రోదిస్తూ పోలీసుల తీరుపై మండిపడ్డారు. అదే సమయంలో బీజేపీ శ్రేణులు, ఆర్టీసీ కార్మికులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని పోలీసుల తీరును నిరసిస్తూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డౌన్ డౌన్, ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం, దోపిడి రాజ్యమంటూ నినాదాలు చేశారు. శంకర్ గౌడ్ భౌతిక దేహాన్ని వారంతా కలిసి ఇంట్లో నుండి బయటకు తీసుకొచ్చారు. భౌతిక కాయాన్ని నర్సంపేటకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు అడ్డుకుని రోడ్డుపైనే శంకర్ గౌడ్ భౌతిక కాయాన్ని నిలువరించడంతో పోలీసులకు, బీజేపీ శ్రేణులకు, ఆర్టీసీ కార్మికుల మధ్య చాలాసేపు తోపులాట జరిగింది. పోలీసుల తీరును నిరసిస్తూ కేంద్ర మంత్రి మండుటెండలో నడిరోడ్డుపైనే శంకర్ గౌడ్ భౌతిక కాయం వద్ద కూర్చుని నిరసన తెలిపారు. దీంతో భారీ ఎత్తున తరలివచ్చిన ప్రజలు, బీజేపీ కార్యకర్తలు, ఆర్టీసీ కార్మికులు పోలీసులతో వాగ్వాదానికి దిగడంతో అక్కడి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దాదాపు గంటపాటు పోలీసులకు, బీజేపీ శ్రేణులకు మధ్య పెనుగులాట జరిగింది. కోపోద్రిక్తులైన బీజేపీ శ్రేణులు, ఆర్టీసీ కార్మికులు శవ పేటికను పక్కకు తోసి శంకర్ గౌడ్ డెడ్ బాడీని తీసుకుని అంబులెన్స్‌లోకి ఎక్కించారు. అంబులెన్స్ కదులుతుండగా మళ్లీ పోలీసులు అడ్డుకుని డెడ్‌బాడీని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. దీంతో పట్టరాని కోపంతో బీజేపీ శ్రేణులు, ఆర్టీసీ కార్మికులు, శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులు పోలీసులకు, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేస్తూ దాదాపు మూడు గంటలకుపైగా రోడ్డుపైనే బైఠాయించారు. దీంతో వరంగల్ మల్లంపేట రహదారి పూర్తిగా స్తంభించింది. అయినా పోలీసుల ససేమిరా అనడంతో విసిగిపోయిన శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులు 'మీరే అంత్యక్రియలు నిర్వహించుకోండి. ఎలా చేస్తారో చూస్తాం' అంటూ కేంద్ర మంత్రి సంజయ్ వాహనంలోనే కూర్చుండిపోయారు. దీంతో వరంగల్ పోలీస్ కమిషర్ సన్‌ప్రీత్ సింగ్ హుటాహుటిన అక్కడికి చేరుకుని కేంద్ర మంత్రితో చర్చలు జరిపారు. సమయం మించిపోతోందని, అంత్యక్రియలు నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. వెంటనే కేంద్ర మంత్రి స్పందిస్తూ శంకర్ గౌడ్ అంత్యక్రియల విషయంలో ఆయన కుటుంబ సభ్యుల, ఆర్టీసీ జేఏసీ నేతల నిర్ణయమే ఫైనల్.. వారు ఏం చెబితే దానికి మేం అంగీకరిస్తాం.. దయచేసి రెచ్చగొట్టి ఇబ్బందులు స□ష్టించొద్దు అని కోరారు. ఈ నేపథ్యంలో శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులతో, ఆర్టీసీ జేఏసీ నాయకులతో పోలీసులు చర్చలు జరిపారు. అదే సమయంలో ప్రభుత్వ పెద్దలతో ఫోన్‌లో మాట్లాడించారు. శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులను అన్ని విధాలా ఆదుకుంటామని, నష్ట పరిహారం ఇస్తామని హామీ ఇచ్చారు. ఆర్టీసీ కార్మికుల డిమాండ్లపై చర్చలు జరుగుతున్నాయని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని భరోసా ఇచ్చారు. దీంతో శాంతించిన కుటుంబ సభ్యులు, జేఏసీ నాయకులు శంకర్ గౌడ్ అంత్యక్రియలను నిర్ణయించి కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు తెలియజేయడంతో వారికి ఏ ఇబ్బందులు లేకుండా అంత్యక్రియలు నిర్వహించాలని పోలీసులకు చెప్పిన బండి అక్కడినుండి కరీంనగర్ కు తిరుగుపయనమయ్యారు.

**ప్రభుత్వానికి అంత పట్టింపులెందుకు**

ముత్తోజీపేటకు రాగానే తొలుత కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'శంకర్ గౌడ్ డెడ్ బాడీతో పోలీసుల రాజకీయాలేంది.. నర్సంపేట డిపో ఏమైనా పాకిస్తాన్‌లో ఉందా.. కాంగ్రెస్ ప్రభుత్వానికి అంత పట్టింపు లెందుకు.. శంకర్ గౌడ్ డెడ్ బాడీని పోలీసులు తీసుకెళ్లి ఏం చేసుకుంటారు.. శంకర్ గౌడ్ భౌతిక దేహాన్ని నర్సంపేట ఆర్టీసీ డిపో వద్ద ఉంచి నివాళి అర్పించాలన్నది కుటుంబ సభ్యుల కోరిక. 22 ఏళ్ల అనుబంధమున్న ఆర్టీసీ డిపో వద్ద శంకర్ గౌడ్ భౌతిక కాయాన్ని కడసారి చూసి నివాళి అర్పించాలన్నది ఆర్టీసీ కార్మికుల ఆకాంక్ష. ఆర్టీసీ డిపో వద్ద శంకర్ గౌడ్ డెడ్ బాడీని ఐదు నిమిషాలు ఉంచేలా అనుమతించాలని కోరితే ఇంత గొడవ ఉండేది కాదు కదా అని అన్నారు. శాంతిభద్రతల సమస్యే ఉండదు.. ఐదు నిమిషాలు ఆర్టీసీ డిపో వద్ద ఉంచాలని చెప్పినా పట్టించుకోకపోతే ఎలా.. శంకర్ గౌడ్ ఇంటి ముందు టెంట్ వేసిన వాళ్లను సైతం పోలీసులు బెదిరిస్తున్నారు.. మేం చెప్పినట్లు వినకపోతే బెన్ ఫిట్స్ కూడా ఇవ్వబోమని శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులను బెదిరిస్తున్నారు. చివరకు శంకర్ గౌడ్ కొడుకును కొట్టి స్టేషన్‌కు తరలించారు. ఇంతకంటే దారుణం ఏమైనా ఉందా.. ఆర్టీసీ కార్మికులు ఏమైనా దొంగలా.. లంగలా... తమ సహచరుడిని కడసారి చూసుకుందామనుకుంటే ఎందుకు అనుమతించడం లేదు.. అని మండిపడ్డారు. కుటుంబ సభ్యులు, జేఏసీ నాయకులతో చర్చల అనంతరం మళ్లీ మీడియాతో మాట్లాడుతూ శంకర్ గౌడ్ అంత్యక్రియల విషయంలో నేను మొదటి నుండి ఆర్టీసీ జేఏసీ, శంకర్ గౌడ్ కుటుంబ సభ్యుల నిర్ణయానికే వదిలేశాం. వాళ్లు మాట్లాడుకుని అంతిమ యాత్ర నిర్వహించాలని నిర్ణయించారు. శంకర్ గౌడ్ కు సొంత ఇల్లు కూడా లేదు. ప్రభుత్వం చేసే రూ.10 లక్షల సాయం దేనికి పనికొస్తుంది.. శంకర్ గౌడ్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలి. ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి.. అని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఆర్టీసీ కార్మికులెవరూ ఆత్మహత్యలకు పాల్పడొద్దని కోరుతున్నా. ఆర్టీసీ కార్మికులకు యుద్ధం కొత్త కాదు. సకల జనుల సమ్మెలో ఆర్టీసీ కొట్లాడితేనే తెలంగాణ వచ్చింది. డిమాండ్ల సాధనలోనూ కొట్లాడాలే తప్ప ఆత్మహత్యలు చేసుకోవద్దు.

# శంకర్ గౌడ్ ఆత్మహత్య బాధాకరం

- **ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే**
- **కేంద్ర మంత్రి బండి సంజయ్**

**కరీంనగర్, ఏప్రిల్ 24 సిరి న్యూస్:**

ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్య బాధాకరమని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడు.. ఇది ప్రభుత్వ హత్య అంటూ వ్యాఖ్యానించారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం బెదిరిస్తోందని ఆరోపించారు. ఇంత పెద్ద సమ్మె జరిగితే.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ సర్కార్ చేసిన తప్పే కాంగ్రెస్ చేస్తోందని విమర్శించారు. గత ప్రభుత్వంలో కూడా ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ మేనిఫెస్టో 28వ పేజీలో ఆర్టీసీని విలీనం చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. రెండు పీఆర్సీలు చెల్లిస్తామని హామీ ఇచ్చారంటూ ఆ మేనిఫెస్టోను కేంద్ర మంత్రి చదివి వినిపించారు. ఆర్టీసీ సమస్యలపై బీజేపీ పోరాడితే ఓటు కాంగ్రెస్‌కు వేశారన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేల జీతాల్లో కోత విధిస్తే ఎంత వస్తుంది.. ఆ డబ్బులు బఠానీలు కొనుక్కోవడానికి కూడా సరిపోవు.. ఢిల్లీకి పైసల మూటలు పంపడం ఆపితే కార్మికులకు డబ్బులు ఇవ్వొచ్చు అంటూ సర్కార్‌కు కేంద్ర మంత్రి చురకలంటించారు. ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు తెలంగాణ నుంచే డబ్బులు వెళ్తున్నాయని ఆరోపించారు. మేనిఫెస్టోను ప్రధాని మోదీని అడిగి తయారు చేశారా అంటూ కాంగ్రెస్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.



# ఎంఎస్‌పీ భారాన్ని రాష్ట్రాలపై మోపొద్దు

**హైదరాబాద్, , ఏప్రిల్ 24 సిరి న్యూస్:**

కేంద్ర ప్రభుత్వం ఎంఎస్‌పీ ప్రకటించి పంటలను కొనే బాధ్యతను మాత్రం రాష్ట్రాలపై వేస్తున్నదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల విమర్శించారు. దీంతో రాష్ట్రంపై అధిక భారం పడుతోందని తెలిపారు. ఎంఎస్‌పీ ప్రకటించిన ప్రతీ పంటను కేంద్రమే కొనుగోలు చేయాలని మంత్రి డిమాండ్ చేశారు. సచివాలయంలో వ్యవసాయ శాఖ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, కమిషన్ సభ్యులతో శుక్రవారం సమావేశమైన మంత్రి తుమ్మల వచ్చే ఖరీఫ్ సీజన్ కోసం అందుబాటులో ఉంచాల్సిన వరి రకాల ఎంపిక, విత్తన లభ్యత, సాగు ప్రణాళికలపై వ్యవసాయ శాఖ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ శాఖ అధికారులు వచ్చే ఖరీఫ్ సీజన్ కోసం బీపీటీ5024, ఆర్ఎన్ఆర్ 15048, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరాం, కేఎ న్ ఎం 1638, డబ్ల్యూజీఎల్ 44, డబ్ల్యూజీఎల్ 962, జేజీఎల్ 1798, మరికొన్ని సన్న రకాలను సిద్ధం చేసినట్లు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఏడాది 33 రకాల సన్న రకాలను అందుబాటులో ఉంచడం వల్ల రైతులు అమ్మకాల సందర్భంలో ఇబ్బందులు ఎదుర్కొన్నట్టు, కొన్నింటికి బోనస్ కూడా రాకుండా ఇబ్బందులుపడ్డారని ప్రభుత్వం దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ సంవత్సరం అలాంటి సమస్యలు రాకుండా పరిమిత రకాలు, రైతులకు అధిక దిగుబడి ఇచ్చే రకాలు అందుబాటులో ఉంచడంపై దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. సివిల్ సప్లై అధికారులతో సమన్వయం చేసుకుని రాష్ట్రం, కేంద్రం కొనుగోలు చేసే పరిమాణాల ఆధారంగా విత్తనాల సరఫరా ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 4 నుండి 9 వరకు జరిగే రైతు ఉత్సవాల కార్యక్రమంలో మే 4న ఈ విత్తనాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మే 15 కల్లా ఎంపిక చేసిన విత్తన రకాలను రైతులకు సిద్ధంగా ఉంచాలని అధికారులకు చెప్పారు. అధిక దిగుబడి, మార్కెట్లో డిమాండ్ ఉన్న విత్తనాలనే అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. సీడ్ కార్పొరేషన్ ద్వారా ఈ విత్తనాలను సరఫరా చేయడంతోపాటు, ప్రైవేట్ కంపెనీలు కూడా ఇదే రకాల విత్తనాలను అందుబాటులో ఉంచాలని మంత్రి ఆదేశించారు. ఇందుకోసం విత్తన కంపెనీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని వ్యవసాయ శాఖ కార్యదర్శికి సూచించారు. వచ్చే మంగళవారం జరిగే రైతు నేస్తం కార్యక్రమంలో కూడా ఇదే విషయంపై చర్చించాలని సూచించారు. ఈ రకాలతో రైతులకు మేలు జరగాలని, ప్రభుత్వం ఏయే పంటలను కొనాలనుకుంటుందో రైతులు ముందుగానే తెలుసుకునేలా వివరాలు అందుబాటులో ఉంచాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించే ఎంఎస్‌పీ శాస్త్రీయంగా లేదని, కేంద్ర ప్రభుత్వ విధానాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని కోద□ండరెడ్డి అన్నారు. ఎంఎస్‌పీ విషయంలో రైతు సంఘాల, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను కేంద్రం పట్టించుకోలేదన్నారు. మంత్రి మాట్లాడుతూ కేంద్రం కేవలం ఎంఎస్‌పీ ప్రకటనలకే పరిమితమైందని విమర్శించారు. ధర ప్రకటించి ఏమీ పట్టనట్టు ఉంటోందని, రైతులకు ఆ ధర అందుతుందో, లేదో చూడట్లేదని అన్నారు. బహిరంగ మార్కెట్‌లో కూడా ఎంఎస్‌పీ అందేవిధంగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, దీంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. తెలంగాణ వంటి రాష్ట్రాలలో రైతులు మద్దతు ధర రాకుండా నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో రైతుల వద్ద నుండి మద్ధతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నదని, దీంతో ప్రభుత్వంపై అదనపు భారం పడుతోందని అన్నారు. ఏటా ప్రభుత్వంపై రూ.2000 నుండి రూ.3000 కోట్లు అదనంగా భారం పడుతున్నదని, అయినప్పటికీ కేంద్రం నుండి ఎలాంటి సహాకారాలు అందడం లేదని అన్నారు. సమావేశంలో వ్యవసాయశాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్, వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

**మొదటిపేజీ తరువాయి**

చేరుతుండడంతో కొనుగోళ్లు ప్రారంభం అయ్యాయని సాగు ఆలస్యం అయినందున మరో 13 జిల్లాల్లో కొనుగోలు పక్రియ ఇంకా మొదలు పెట్టలేదని ఆయన పేర్కొన్నారు. రబీ సీజన్లో ధాన్యం కొనుగోళ్ల పక్రియపై శుక్రవారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో పౌర సరఫరాల శాఖాధికారులతో ఉన్నత స్థాయి సవి□క్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, అడిషనల్ డైరెక్టర్ రోహిత్ సింగ్ డిప్యూటీ కమిషనర్ కొండల్ రావు,జెనరల్ మేనేజర్ ధాన్యం కొనుగోళ్లు,గ□నాన్స్,మార్కెటింగ్ లతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధాన్యం ఉత్పత్తి రికార్డు స్థాయిలో పెరిగినందున అదే స్థాయిలో ముందెన్నడూ లేని రీతిలో ఈ రబీ సీజన్ లో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందన్నారు.ధాన్యం కొనుగోలుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా 8,500 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఇప్పటికే 5,000 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. 20 జిల్లాల్లో ఇప్పటికే ధాన్యం కొనుగోలు పక్రియ ప్రారంభం అయ్యిందని,సాగు ఆలస్యం అయినందున మరో 13 జిల్లాలో కొనుగోలు పక్రియ ఇంకా మొదలు పెట్టలేదన్నారు. క్షేత్ర స్థాయి నుండి వస్తున్న సమాచారం ప్రకారం రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానుందున అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరిపి అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ఇప్పటి వరకు నాలుగు లక్షల 89 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు ఆయన తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ ఉంచేందుకు గాను 12 లక్షల మెట్రిక్ టన్నులు నిలువ ఉంచేందుకు వీలుగా గోదాములు గుర్తించామని,మరో 20 లక్షల బాయిల్డ్ రైస్ ను నిలువ ఉంచేందుకు గాను జిల్లాల వారీగా కేటాయింపులు జరిపినట్లు ఆయన తెలిపారు.అంతే గాకుండా ధాన్యం కొనుగోలుకు గాను కొనుగోలు కేంద్రాలలో 16 కోట్ల గన్ని బ్యాగులను అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తేమను త్వరితగతిన కొలిచేందుకు వీలుగా ప్యాడి క్లినర్లు,□డైయర్లు ఏర్పాటు చేయడంతో పాటు ఎక్కడ కుడా ఆలస్యం జరగకుండా చూసేందుకు గాను సరిపడా హమాలిలను నియమించాలన్నారు. తూకం పక్రియలో ఎటువంటి పొరపాట్లు దొర్ల కుండా చూసుకోవడంతో పాటు కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆయా ప్రాంతంలో ఉన్న మిల్లులకు తరలించేందుకు రవాణా ఏర్పాట్లను మరింత బలోపేతం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

# తెలంగాణలో ఐపీఎస్ అధికారుల బదిలీలు

**హైదరాబాద్, ఏప్రిల్ 24 సిరి న్యూస్**

తెలంగాణలో పలువురు ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేస్తూ కీలక పోస్టుల్లో మార్పులు చేపట్టింది. పరిపాలన సామర్థ్యాన్ని మెరుగుపర్చే దిశగా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం. ఈ బదిలీల్లో భాగంగా శిఖా గోయల్‌ను హోమ్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమించారు. దేవేంద్ర సింగ్ చౌహాన్‌ను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు అప్పగించారు. షాహ్నవాజ్ ఖాసిం ఐజీపీగా మల్టీ జోన్2కి పోస్టింగ్ ఇవ్వగా, తరుణ్ జోషిని ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్‌గా నియమించారు. అవినాష్ మొహంతిని డ్రగ్స్ కంట్రోల్ అండ్ ఎక్సైజ్ డీజీగా బదిలీ చేశారు. సుమతిని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్‌గా నియమించగా, కార్తికేయకు ఎస్ఐబీ ఇంటెలిజెన్స్ విభాగంలో అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక పలు అధికారులకు అదనపు ఛార్జ్ బాధ్యతలను కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మార్పులతో పోలీసు శాఖలో సమన్వయం, కార్య నిర్వహణ మరింత బలోపేతం అవుతుందని అధికారులు భావిస్తున్నారు. పోలీసు వ్యవస్థలో సమర్థతను పెంచడం, విభాగాల పనితీరును మెరుగుపరచడం లక్ష్యంగా ఈ బదిలీలు చేపట్టినట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి.

# హోం శాఖ ముఖ్య కార్యదర్శిగా శిఖాగోయల్

- ఏడుగురు ఐపీఎస్‌ల బదిలీలు

**హైదరాబాద్, ఏప్రిల్ 24 సిరి న్యూస్:**

రాష్ట్రంలో ఏడుగురు సీనియర్ ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. ఈ మేరకు సీఎస్ రామకృష్ణా రావు ఉత్తర్వులు జారీ చేశారు. హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా శిఖాగోయల్ నియమితులయ్యారు. విజిలెన్స్ డీజీగా డీఎస్ చౌహాన్ బదిలీ అయ్యారు. మల్టీ జోన్I2 ఐజీగా షానవాజ్ ఖాసిం నియమితులయ్యారు. ఆయన పోలీసు పర్సనల్ ఐజీగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తారు. ఫ్యూచర్ సిటీ కమిషనర్‌గా తరుణ్ జోషి నియమితులయ్యారు. డ్రగ్స్ కంట్రోల్ డీజీగా అవినాష్ మొహంతిని నియమిస్తూ ఆయనకు ఏసీబీ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక మల్కాజిగిరి పోలీసు కమిషనర్‌గా బి.సుమతి, ఐజీ కార్తికేయకు ఎసఐబీ ఐజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

# కొత్త డిస్కామ్ కోటి అనుమానాలు !

- విధానాలపై స్పష్టతలేదు - విధులు ఎలా సాధ్యం
- 99 విద్యుత్ సంస్కరణల్లో ఉద్యోగ బద్రతుంది .
- ఉద్యోగుల అనుమానాల నివృత్తి చేస్తూ చట్టం సైతం ఏర్పాట్లయింది.
- అసలు ఈ డిస్కామ్ ఏర్పాటు ఎందుకు
- వినియోగదారులకు ఒనగూరే ప్రయోజనం ఏంటి ?
- ఉన్నత పదవుల్లో ఉన్నవారికి ఇంకేం పదోన్నతి లభిస్తుంది.
- పదవీవిరమణ పొందాక ప్రయోజనాలు ఎక్కడి నుండి ఇస్తారు.
- ప్రభుత్వం తో జరగాల్సిన చర్చ యాజమాన్యం చేస్తుందా ?



**తెలంగాణ బ్యూరో సిరి న్యూస్ ,ఏప్రిల్ 24:**

రైతు డిస్కామ్ పై ఉద్యోగులతో జరిగిన సమావేశం పరిష్కారం లేని సమస్యగానే మిగిలిపోయింది. అసలు రైతు డిస్కామ్ ఎందుకన్న ప్రశ్నకు సమాధానం ఇవ్వకుండా , ఉద్యోగులు అందులోకి వస్తే పదోన్నతులంటూ భ్రమపెట్టడంపై ఉద్యోగ సంఘాల నేతలు మండిపడ్డారు. నూతనంగా ఏర్పాటు చేయనున్న రైతు డిస్కామ్ పై శుక్రవారం సీఎండీ ముషారఫ్ ఉద్యోగసంఘాల నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అసలు రైతు డిస్కామ్ ఎందుకని అది తెలియకుంటే అక్కడికి ఉద్యోగుల బదిలీలు ఎలా సాధ్యం అని సీఎండీ ముషారఫ్ ను ఉద్యోగ సంఘాల నేతలు ప్రశ్నించారు మండలానికి ఇద్దరితో పనులు సాధ్యమా ?అని ప్రశ్నించారు.

కొత్తగా ఏర్పాటు చేస్తున్న "రైతు డిస్కం"పై ఉద్యోగుల పంపిణీ, బాధ్యతల కేటాయింపులపై స్పష్టత ఇవ్వకుండా ఎలా ప్రారంభిస్తారని వారు ప్రశ్నించారు.ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ, రాష్ట్రంలో సుమారు 600 మండలాల్లో ఉన్న 5 లక్షలకు పైగా ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ బాధ్యతలను కొత్త రైతు డిస్కం చేపడుతుందని తెలిపారు. అయితే, ఈ నిర్వహణకు ఎంతమంది ఉద్యోగులను బదిలీ చేస్తారనే విషయంపై స్పష్టత ఇవ్వాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఒక్కో మండలానికి ఇద్దరు ఉద్యోగులను మాత్రమే నియమిస్తే పనులు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు.

కొత్త డిస్కంలో చేరే ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తామని సీఎండీ పేర్కొన్నప్పటికీ, అవి ఏ ప్రాతిపదికన ఇస్తారో వివరించాలన్నారు. అలాగే, కొత్త డిస్కం వల్ల ఉద్యోగులు, వినియోగదారులకు కలిగే లాభాలేమిటో వివరించాలని కోరారు.

జెన్‌కోకు ఇవ్వాల్సిన రూ.25 వేల కోట్ల బకాయిలను ఎవరు చెల్లిస్తారు? లైన్ల పంపిణీ ఎలా జరుగుతుంది? వంటి కీలక అంశాలపై కూడా ప్రశ్నలు లేవనెత్తారు.

దీనిపై స్పందించిన సీఎండీ ముషారఫ్ ఫరూఖీ మాట్లాడుతూ, "ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. అన్ని ప్రక్రియలు పారదర్శకంగా నిర్వహిస్తాం" అని హామీ ఇచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు రైతు డిస్కంను ఏర్పాటు చేస్తోందని, జూన్ 2 నాటికి పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ప్రాథమికంగా సుమారు 2000 మంది ఉద్యోగులతో డిస్కం ప్రారంభమవుతుందని, అవసరాన్ని బట్టి సిబ్బందిని పెంచే అవకాశం ఉందన్నారు. ఉద్యోగుల జీతభత్యాలు, నిబంధనలు ఇతర డిస్కంల మాదిరిగానే ఉంటాయని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సుమారు 65 మంది ఉద్యోగ సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు కొత్తగా ఏర్పాటు చేస్తున్న "రైతు డిస్కం"పై ఉద్యోగుల పంపిణీ, బాధ్యతల కేటాయింపులపై స్పష్టత ఇవ్వకుండా ఎలా ప్రారంభిస్తారని టీజీఎస్పీడీసీఎల్ ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలు సీఎండీ ముషారఫ్ ఫరూఖీని నిలదీశారు.ఒక్క మండలానికి ఇద్దరు ఉద్యోగులతో పని సాధ్యమేనా అని వారు ప్రశ్నించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ, రాష్ట్రంలో సుమారు 600 మండలాల్లో ఉన్న 5 లక్షలకు పైగా ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ బాధ్యతలను కొత్త రైతు డిస్కం చేపడుతుందని తెలిపారు . కొత్త డిస్కంలో చేరే ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తామని సీఎండీ పేర్కొన్నప్పటికీ, అవి ఏ ప్రాతిపదికన ఇస్తారో వివరించాలన్నారు. అలాగే, కొత్త డిస్కం వల్ల ఉద్యోగులు, వినియోగదారులకు కలిగే లాభాలేమిటో వివరించాలని కోరారు.జెన్‌కోకు ఇవ్వాల్సిన రూ.25 వేల కోట్ల బకాయిలను ఎవరు చెల్లిస్తారు? లైన్ల పంపిణీ ఎలా జరుగుతుంది? వంటి కీలక అంశాలపై కూడా ప్రశ్నలు లేవనెత్తారు. దీనిపై స్పందించిన సీఎండీ ముషారఫ్ ఫరూఖీ మాట్లాడుతూ, "ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. అన్ని ప్రక్రియలు పారదర్శకంగా నిర్వహిస్తాం" అని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు రైతు డిస్కంను ఏర్పాటు చేస్తోందని, జూన్ 2 నాటికి పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ప్రాథమికంగా సుమారు 2000 మంది ఉద్యోగులతో డిస్కం ప్రారంభమవుతుందని, అవసరాన్ని బట్టి సిబ్బందిని పెంచే అవకాశం ఉందన్నారు. ఉద్యోగుల జీతభత్యాలు, నిబంధనలు ఇతర డిస్కంల మాదిరిగానే ఉంటాయని స్పష్టం చేశారు.

**మండలానికి ఇద్దరే ఉద్యోగులట ?**

కొత్తగా ఏర్పాటు చేస్తున్న రైతు డిస్కామ్ లో వినియోగదారులకు ఇక మండలానికి ఇద్దరే సేవలందిస్తారట. ఇది ఆ డిస్కామ్ సీఎండీ చెప్పిన మాట. ఒక్కో మండలానికి వేలసంఖ్యలో కనక్షన్స్ ఉంటాయి.అలాంటప్పుడు ఇద్దరే ఎలా వారికీ సేవలందించగలరన్నది ఉద్యోగసంఘాల నేతల ప్రశ్న!

**99 విద్యుత్ సవరణ చట్టం అమలు చేయాలి**

కొత్త డిస్కామ్ ఏర్పాటు చేయాలన్న ఆత్రుత తప్ప ఉద్యోగుల భద్రత, వినియోగదారులకు ఏ మేర ప్రయోజనం అన్నది స్పష్టత లేదు. కొత్త డిస్కామ్ వెళ్ళాక ఉద్యోగులకు ఇచ్చిన హామీ నెరవేరకపోతే వాళ్ళ పరిస్థితి ఏంటన్నది నేతలు అడుగుతున్న ప్రశ్న. బ్యూరోక్రాట్స్ ఇచ్చే హామీలు వాళ్ళు బదిలీ అయ్యాక ఉండవు కదా అలాంటపుడు అభిప్రాయాలు మంత్రివర్గ ఉపసంఘము ఏర్పాటు చేసి చేయాలన్నది ఉద్యోగ సంఘాల నేతల వాదన. ఒక డేట్ పెట్టుకొని ఆ రోజు ప్రారంభిస్తామని నిర్ణయించుకుంటే ఉద్యోగులు

మాత్రమే ఎంతవరకు సహకరించగలరు అని నేతలు పేర్కొంటున్నారు. ఎదో ఎదో మమ అనిపించుకుందామన్నట్టు పెట్టిన అభిప్రాయం సేకరణ సమావేశం కాస్త జవాబు లేని ప్రశ్నలకు కారణమవ్వడంతో రైతు డిస్కామ్ సీఎండీ నివ్వెరపోయారు.

# టికెట్ ఏదైనా యాప్ ఒక్కటే

**మొదటిపేజీ తరువాయి**

గోల్కొండ ఫోర్ట్, మ్యూజియం సందర్శించాలనుకుంటున్నారా.. పిల్లలకు సెలవులొచ్చాయి కానీ.. ఎండాకాలం అని భయపడుతున్నారా.. తీరా అక్కడికి వెళ్లాక టికెట్ కౌంటర్, క్యూ లైన్ అని వెనక్కు తగ్గుతున్నారా..ఇప్పుడా అవసరం లేదు. స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు. జస్ట్ ఒక్క క్లిక్‌తో వీకెండ్ ప్లాన్ అంతా సాఫీగా సాగిపోతుంది. మీ స్మార్ట్ ఫోన్ ద్వారా సింపుల్‌గా ప్లే స్టోర్ నుంచి మీ టికెట్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని మన ప్రయాణ టికెట్లు సహా విజిటింగ్ ప్లేస్ టికెట్లు కూడా ఇంటి దగ్గరి నుంచే బుక్ చేసుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం ఐటీ శాఖ పరిధిలో ఉన్న 'మీ సేవ' ద్వారా తెచ్చిన ఈ మీ టికెట్ యాప్ ఇప్పుడు ఎన్నో సర్వీసులను మీ అరచేతిలో ఉన్న ఫోన్ ద్వారా పొందే సౌకర్యాన్ని కల్పిస్తోంది. బస్, మెట్రో ప్రయాణ టికెట్లు మొదలు, టెంపుల్స్, పార్కులు, మ్యూజియం, ఫారెస్ట్ సఫారీ సందర్శన ఇలా చాలా రకాల సౌకర్యాలు, వాటి టికెట్లను అక్కడి క్యూ లైన్‌తో సంబంధం లేకుండా నేరుగా మనమే బుక్ చేసుకోవచ్చు. ఒకవేళ మీరు మీ ఎలక్ట్రిక్ కారులో ప్రయాణిస్తే సమీపంలో ఉన్న చార్జింగ్ స్టేషన్ లోకేషన్‌ను కూడా ఈ యాప్ ద్వారా తెలుసుకునే వెసలుబాటు ఉంది. ఇలా ఇండోర్, అవుట్ డోర్ యాక్టివిటీస్‌తోపాటు వివిధ సేవలను ఒకే యాప్ ద్వారా అందించటమే 'మీ టికెట్' లక్ష్యం. ప్రవేశ పెట్టిన కొద్ది రోజుల్లోనే ఈ యాప్ మంచి ప్రజాదరణ పొందుతోంది. ఇప్పటికే సుమారు రెండున్నర లక్షల మంది ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఆరు లక్షలకుపైగా సేవలను పౌరులు బుక్ చేసుకున్నారు. రూ.4 కోట్లకుపైగా విలువైన లావాదేవీలు సురక్షితంగా జరిగాయి. వివిధ ప్రభుత్వ శాఖలు నిర్వహించే 219 లోకేషన్లలో ఈ మీ టికెట్ యాప్ ద్వారా అక్కడి సేవలకు సంబంధించిన ప్రవేశటికెట్లను నేరుగా యాప్‌లోనే ప్రజలు పొందుతున్నారు. టికెట్ ఏదైనా.. యాప్ ఒక్కటే నినాదంతో ఈ మీటికెట్ యాప్ ప్రజాదరణ పొందుతోంది. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని సేవలను ఈ యాప్ పరిధిలోకి తీసుకొస్తామని, ఐటీ సేవలను పౌరసమాజం నిత్య జీవితంలో మరింతగా వాడుకునేలా విస్తరిస్తామని సమాచార సాంకేతిక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.

# యువర్ సిటీ 100 యాప్‌లో సమగ్ర సమాచారం

**కాళోజి జంక్షన్/హనుమకొండ, ఏప్రిల్ 24 సిరి న్యూస్ :**

సమాజంలో వ్యాపార అవకాశాలను విస్తృత పరుచుకోవడానికి యువర్ సిటీ 100 యాప్ సాంకేతికత పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పులి అవినాష్ రూపొందించిన యాప్‌ను కేటీఆర్ చేతుల మీదుగా హైదరాబాదులో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరు వ్యాపారుల నుంచి అగ్రశ్రేణి వ్యాపారుల వరకు తమ సమాచారాన్ని తమ వింతలు, విశేషాల సమగ్ర సమాచారం యువర్ సిటీ 100 యాప్ ద్వారా పొందవచ్చన్నారు. అమెరికాలోని బొట్సిన్ ఎల్ సి సితో కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌తో కుదుర్చుకున్న ఎంఓయూ ద్వారా రాజా నరేందర్ రెడ్డి నేతృత్వంలోని సెంటర్ ఫర్ ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్, రీసెర్చ్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ తో కలిసి ఆధునిక సాంకేతిక యాప్‌ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చినట్టు అవినాష్ తెలిపారు. ఈ సందర్భంగా 'కిట్స్' వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి.లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి.నారాయణ రెడ్డి, కార్యదర్శి వొడితల సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డిలు అధ్యాపకులను అభినందించారు.




# కవిత కొత్తపార్టీ అవిర్భావం నేడు

**హైదరాబాద్ సిరి న్యూస్:**

తెలంగాణలో మరో కొత్త పార్టీ ఆవిర్భవించబోతున్నది. బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కూతురుగా ప్రపంచానికి పరిచయమైన కల్వకుంట్ల కవిత నేడు శనివారం కొత్తగా రాజకీయ పార్టీని ప్రారంభించబోతున్నారు. బిఆర్ఎస్ పార్టీనుండి సస్పెండ్ అయిన దాదాపు ఎనిమిది నెలలకే ఆమె స్వంతంగా ఒక రాజకీయ పార్టీని నెలకొల్పబోతున్నారు. ఈ పార్టీ విషయంలో ఇప్పటివరకు రాష్ట్రంలోని ఇతర రాజకీయ పార్టీలు, ముఖ్యంగా అధికార కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు పెద్దగా పట్టించుకోకపోయినా, ఇప్పుడు ఆ పార్టీలు దీర్ఘాలోచనలో పడ్డాయి. ఆమె పార్టీ పెట్టడంవల్ల నష్టపోయేది ఎవరన్నది కొద్ది కాలంగా రాష్ట్రంలో చర్చ జరుగుతున్నది. మొదటగా బిఆర్ఎస్‌కు అది గొడ్డలిపెట్టుగా మారనున్నదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూసినప్పటి నుండి బిఆర్ఎస్ అధినే కెసిఆర్ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో లేడన్న విషయం బాగా ప్రచారంలోఉంది. ముఖ్యమైన శాసనసభ సమావేశాలకు కూడా హాజరు కాకపోవడం, ఆ పార్టీ నుండి పలువురు ఎంఎల్ఏలు నిష్క్రమిస్తున్నా పెద్దాయన పెద్దగా చలించకపోవడం ఆ పార్టీ నేతల్లో కొంత నైరాశ్యానికి కారణమైంది. దానికి తగినట్లుగా కవిత ఎపిసోడ్ ఆ పార్టీ ప్రతిష్టను మరింత దిగజార్చింది. ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత జైల్ జీవితం అనుభవించడం, ఆమె పార్టీలో జరుగుతున్న విషయాలు, సరిదిద్దుకోవాల్సిన అంశాలపై పార్టీ అధినేత కెసిఆర్‌కు రాసిన లేఖ బహిర్గతం కావడం, దానిపై కవిత పార్టీలోని ముఖ్యనాయకులపై విరుచుకుపడడం, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నదంటూ ఆమెను సస్పెండ్ చేయడం తదితర విషయాలు ఆ పార్టీ మనుగడకు ప్రశ్నార్థకంగా మారాయి. దానికి తగినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ పార్టీపైన, పార్టీ అధినేత కెసిఆర్‌పైన చేస్తున్న మాటల దాడి, మోపుతున్న కేసులు ఇబ్బందికరంగా మారాయి.

ఇదిలాఉంటే ఇటీవల కాలంలో కవిత సాక్షాత్తు తండ్రి కెసిఆర్ తాజా బహిరంగసభ ప్రసంగంపైన తీవ్రంగా విరుచుకుపడడం లాంటి సంఘటనలు బిఆర్ఎస్ పార్టీ క్యాడర్ తమ భవిష్యత్‌పై ఆలోచించుకోవడానికి కారణంగా మారుతున్నాయి. శనివారం ప్రకటించనున్న పార్టీ పేరును కవిత నిగూడంగా ఉంచడం ఆసక్తిని కలిగిస్తున్న మరో అంశం. ఎందుకంటే తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్యభూమిక నిర్వహించిన టిఆర్ఎస్ తర్వాత బిఆర్ఎస్‌గా మారింది. అయితే ఆ టిఆర్ఎస్‌ను ఎవరైనా తమ పార్టీకి వాడుకోవచ్చంటూ కవిత చేసిన ప్రకటన కూడా చర్చనీయాంశంగా మారింది. నిజంగానే కవిత తన పార్టీకి ఆ పేరు పెట్టుకున్నట్లు అయితే బిఆర్ఎస్‌కు మరింత ఇబ్బందకరంగా మారనుందన్నది నిజం. ఆ భయంతోనే బిఆర్ఎస్ క్యాడర్ మళ్ళీ తమ పార్టీ టిఆర్ఎస్‌గానే మారుతుందన్న లీకులిచ్చారు. ఏది ఏమైన కవిత పార్టీ పెట్టడం ఖాయమైపోయింది. ముహూర్తంకూడా సిద్ధమైంది. మేడ్చల్ జిల్లా మునీరాబాద్ సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్వాగత తోరణంపైన 'తెలంగాణ ప్రజా వికాస్ సమితి' అని పేరుంది. అంటే టిపిఎస్‌గా పార్టీపేరు పిలవబడుతుందా అన్న ఆలోచన ఒకటి కలుగుతోంది. వాస్తవానికి 'తెలంగాణ ప్రజా జాగృతి'గా ఆమె తన పార్టీకి నామకరణం చేసే అవకాశాలున్నట్లుగా ఇంతకాలం చర్చ జరుగుతున్నది. కాని టిపిఎస్ అంటే 1969లో తెలంగాణ ప్రజా సమితి (టిపిఎస్) మాదిరిగా ప్రజల్లోకి ఆ పేరు దూసుకు వెళ్తుందను కుంటుందనుకుంటున్నారు. తాజగా మీడియా అడిగిన ప్రశ్నకు కూడా ఆమె తినబోతూ రుచిఎందుకని దాటవేశారు. నాలుగుపదులు దాటిన కవిత తన రెండవ ఇన్నింగ్‌ను ప్రారంభించబోతున్నది. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ అయిన కవిత తన తండ్రి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంకోసం చేస్తున్న పోరాటంలో భాగస్వామిని కావాలని 2006లో విదేశంనుండి భారత్‌కు తిరిగి వచ్చి ఉద్యమంలో తన వంతు పాత్ర నిర్వహించింది. తనకంటూ ప్రత్యేక గుర్తింపు కోసం తెలంగాణ జాగృతి పేర సాంస్కృతిక, సామాజిక సంస్థను ఏర్పాటు చేసింది. ప్రధానంగా నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణను ఇవ్వడంతోపాటు, తెలంగాణ సాంస్కృతిక పునర్జీవనానికి కృషిచేసింది. ముఖ్యంగా ఉద్యమంలో భాగంగా తెలంగాణ సంస్కృతి ప్రతిబింభమైన బతుకమ్మను విశ్వవ్యాపితం చేసింది. నల్లమల అడవుల్లోని చెంచు గిరిజన జీవనోపాధి, ప్రకృతి పరిరక్షణ తదితర విషయాలపై తన వంతు కృషిచేసింది. వివిధ ట్రేడ్ యూనియన్‌లకు గౌరవ అధ్యక్షురాలిగా కొనసాగిన కవిత తర్వాతి కాలంలో పార్లమెంటు సభ్యురాలుగా, ఎంఎల్సీగా కొనసాగారు. ఢిల్లీ కుంభకోణంలో భాగస్వామి అయిందన్న ఆరోపణపై ఆమె జైలుకు వెళ్ళడం, అనంతరం పార్టీలో జరుగుతున్న పరిణామాలపై తన తండ్రి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు రాసిన లేఖ బహిర్ఘతం కావటం, దానిపై ఆమె పార్టీలోని ముఖ్యనేతలపై తీవ్రస్థాయిలో బహిరంగ ఆరోపణ చేయడం ఫలతంగా 2025 మే 2న సస్పెండ్‌కు గురైనారు. అప్పటినుండి తానే ఒక రాజకీయ పార్టీని ఏర్పాటుచేస్తానని ప్రకటించి కవిత నేడు దానికి శ్రీకారం చుట్టబోతున్నారు.

పార్టీలో చేరబోయే ప్రముఖ్యులెవరు : వివిధ పార్టీలకు చెందిన అనేకులు తమ పార్టీలో చేరేందుకు ఉత్సాహం చూపిస్తున్నారని గత కొద్దికాలంగా కవిత పేర్కొంటున్న విషయం తెలిసిందే. అయినప్పటికీ ఇంతవరకు ప్రముఖుల పేర్లేవి వినిపించడంలేదు. ముందుగానే చెప్పినట్లు పార్టీ ఆవిర్భావం రోజున చేరికలుండకపోవచ్చు. కాని ఆ పార్టీవైపు మొగ్గు చూపేది ఎవరన్న చర్చమాత్రం బాగానే జరుగుతున్నది. అధికార కాంగ్రెస్ పార్టీని తీవ్రంగా విమర్శిస్తున్నా కవిత టార్గెట్ అంతా బిఆర్ఎస్ పైనే ఉన్నట్లు తెలుస్తున్నది. ఆ పార్టీకి చెందిన మాజీ ఎంఎల్ఏలు, సీనియర్ నాయకులు తమ టచ్‌లో ఉన్నారని ఆమెతో సహా ఆ పార్టీ నేతలు లీకులిస్తూనే ఉన్నారు.తెలంగాణ అస్థిత్వమే పునాదిగా, అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తమ పార్టీ పనిచేస్తుందని చెబుతున్న కవిత, మారుతున్న కాలానికి అనుగుణంగా తెలంగాణను మరింత ముందుకు తీసుకుపోవడమే తమ లక్ష్యంగా చెబుతున్నది. ముఖ్యంగా తమ పార్టీలో యువతకే అధిక ప్రాధాన్యమివ్వనున్నట్లు ఆమె గతంలోనే ప్రకటించిన విషయం తెలిసిందే. కేవలం ఒక ప్రాంతానికో, కులానికో, మతానికో చెందిన వారు కాకుండా అందరికి సమాన ప్రాతినిధ్యాన్ని కల్పిస్తామంటున్నారు కవిత. ఇప్పటికైతే విశ్వకర్మ రాష్ట్ర సహకార సంఘం నేత తాటికొండ శ్రీనివాసాచారి జాగృతిలో చేరారు. పార్టీ కార్యాలయంలో ఆయనకు కండువ కప్పి కవిత స్వాగతించారు. బోథ్ ఎంఎల్ఏ రాథోడ్ బాపురావు కవితను కలిసినవారిలో ఉన్నారు. పార్టీ ఆవిర్భావం తర్వాత తమ పార్టీలోకి క్యూ కట్టే అవకాశాలున్నాయంటున్నాయి ఆ పార్టీ వర్గాలు.

# పటాన్‌చెరులో ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై సమీక్ష

**వారంలోగా మ్యాపింగ్ పూర్తి చేయాలని ఆదేశాలు**



**రామచంద్రపురం,(పటాన్‌చెరు), ఏప్రిల్ 24,(సిరి న్యూస్):**

పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (SIR) కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్ర అడిషనల్ సీఈఓ వాసం వెంకటేశ్వర్ రెడ్డి (IAS) సమీక్ష నిర్వహించారు. పటాన్‌చెరు ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఎన్నికల అధికారులు, తహసీల్దారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అడిషనల్ సీఈఓ అధికారులు కీలక ఆదేశాలు జారీ చేశారు. పట్టణ ప్రాంతాల్లో మ్యాపింగ్ ప్రక్రియ నెమ్మదిగా సాగుతోందని పేర్కొంటూ, బూత్ లెవల్ ఆఫీసర్లు (BLOలు) ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించి, వారం రోజుల్లోగా మ్యాపింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు.అలాగే, 2025 ఓటరు జాబితాలోని అర్హులైన ఓటర్లను 2002 ఓటరు జాబితాతో అనుసంధానం చేయాలని సూచించారు. ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు (BLAలు) సహకారం తీసుకోవాలని, రెసిడెన్షియల్ కాలనీల్లో సమావేశాలు నిర్వహించి ప్రతి ఓటరు మ్యాపింగ్ అయ్యేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.ఓటర్లు కూడా ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమానికి సహకరించి, తమ వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఈఆర్ఓ (ERO) మరియు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అంబదాస్ రాజేశ్వర్, డిప్యూటీ కమిషనర్లు, తహసీల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు (AEROలు), బీఎల్ఓ సూపర్వైజర్లు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

# భవిష్యత్ విద్యకు బాటలు వేస్తున్న గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్



**రామచంద్రపురం,(పటాన్ చేరు), ఏప్రిల్ 24,(సిరి న్యూస్):**

భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన అధ్యాపకులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ముందుకు సాగుతోంది.ఈ నేపథ్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్యాకల్టీ గదులు, కంప్యూటర్ ల్యాబ్‌ను అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు ప్రారంభించారు.విభాగాధిపతి డాక్టర్ రిచా శర్మ మాట్లాడుతూ, ఆధునిక అభ్యాస వాతావరణంతో భవిష్యత్ అధ్యాపకులను తయారు చేస్తున్నామని తెలిపారు. జాతీయ విద్యా విధానం–2020కు అనుగుణంగా 2026–27 నుంచి నాలుగేళ్ల సమీకృత ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు చెప్పారు.ప్రతి కోర్సులో 50 మంది విద్యార్థులకు మాత్రమే ప్రవేశం కల్పిస్తూ, ప్రతిభ ఆధారిత ఎంపికతో పాటు ఉపకార వేతనాలు అందిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ మహిళా మోర్చా నిరసన



**రామచంద్రపురం, ఏప్రిల్ 24, (సిరి న్యూస్):**

33% మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్‌పై బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ కార్యాలయం నుంచి ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వరకు ర్యాలీ నిర్వహించి ఆగ్రహ సభ నిర్వహించారు.ఈ ర్యాలీకి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పిలుపు మేరకు భారతి నగర్ డివిజన్ నుంచి మహిళలు భారీగా తరలివచ్చారు. సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి, మాజీ డివిజన్ అధ్యక్షులు నంద రెడ్డి, రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కంజర్ల సునంద, రాజేశ్వరి, గీత, మధు, మల్లేశ్వరి, అనిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీ మహిళల వ్యతిరేకి అని విమర్శిస్తూ, మహిళా సాధికారత కోసం తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

# ప్రాణ రక్షణలో కీలక నైపుణ్యాలపై అవగాహన

- **గుమ్మడిదల పోలీస్ స్టేషన్‌లో సీపీఆర్ శిక్షణ కార్యక్రమం**
- **గుమ్మడిదల వైద్యాధికారి మధుకర్**
- **గుమ్మడిదల ఎస్సై లక్ష్మి కాంత్ రెడ్డి**



**గుమ్మడిదల, ఏప్రిల్ 24 (సిరి న్యూస్):**

గుమ్మడిదల పోలీస్ స్టేషన్‌లో పోలీస్ సిబ్బందికి ప్రాణరక్షణలో కీలకమైన సీపీఆర్ (కార్డియో పల్మనరీ రీససిటేషన్)పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గుమ్మడిదల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ఎస్. మధుకర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఈ శిక్షణలో అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి అనే విషయంపై పోలీస్ సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అకస్మాత్తుగా అపస్మారక స్థితిలోకి వెళ్లిన వ్యక్తికి కృత్రిమ శ్వాసను ఎలా అందించాలి, గుండె, ఊపిరితిత్తుల పనితీరును ఎలా పునరుద్ధరించాలి వంటి కీలక అంశాలను వివరంగా తెలియజేశారు. అలాగే విధులు నిర్వహిస్తున్న సమయంలో ఎవరైనా ప్రమాదంలో ఉన్నప్పుడు ఇతరుల సహాయాన్ని ఎలా పొందాలి, అంబులెన్స్ సేవలను సమర్థవంతంగా ఎలా వినియోగించాలి అనే విషయాలపై కూడా ప్రాక్టికల్ శిక్షణ అందించారు.సీపీఆర్ నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను డాక్టర్ మధుకర్ వివరిస్తూ ప్రతి ఒక్కరూ నేర్చుకోవాల్సిన ముఖ్యమైన నైపుణ్యమని దీనిని సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. సరైన సమయంలో సీపీఆర్ అందిస్తే అనేక ప్రాణాలను రక్షించవచ్చని పేర్కొన్నారు. ఈ శిక్షణ ద్వారా పోలీస్ సిబ్బంది అత్యవసర పరిస్థితుల్లో మరింత సమర్థంగా స్పందించి ప్రజల ప్రాణాలను కాపాడగలరని నిర్వాహకులు తెలిపారు. ఎస్సై లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సిపిఆర్ అనేది ఒక సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు గుర్తించి దానిని ప్రజలలో ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన బాధ్యత ఉన్నది. దీనిని ఒక సామాజిక బాధ్యతగా మనము నిర్వర్తించినట్లయితే ఎంతోమంది ప్రాణాలను రక్షించిన వారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆరోగ్య కేంద్రం హెచ్ఈఓ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

# చిన్నారుల్లో ప్రతిభ వికాసానికి వేదిక అన్యువల్ డే

- **అంగన్వాడి పిల్లల అన్యువల్ డే వేడుకలు ఘనంగా నిర్వహణ**



**గుమ్మడిదల, ఏప్రిల్ 24 (సిరి న్యూస్):**

అన్యువల్ డే వేడుకలు పిల్లల్లో సృజనాత్మకత, సామాజిక నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. చిన్నారులు వేదికపై తమ ప్రతిభను ప్రదర్శించడం ద్వారా భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించే దిశగా ముందడుగు వేస్తారని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. గుమ్మడిదల మండల పరిధిలోని అనంతారం గ్రామ అంగన్వాడి కేంద్రంలో చిన్నారుల అన్యువల్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి కార్యకర్త మీనా ఆధ్వర్యంలో చిన్నారి విద్యార్థులకు సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఆనందోత్సాహాల మధ్య జరిగింది. చిన్నారులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నృత్యాలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని పేర్కొన్నారు. చిన్న వయస్సులోనే పిల్లల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి అన్యువల్ డే కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. పిల్లలు వేదికపై ప్రదర్శనలు ఇవ్వడం వల్ల వారి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, భయం తొలగి భవిష్యత్తులో మంచి వ్యక్తులుగా ఎదగడానికి దోహదపడుతుందని వివరించారు. ఉప సర్పంచ్ యాదిరెడ్డి మాట్లాడుతూ చిన్నారుల అభివృద్ధిలో అంగన్వాడి టీచర్ల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్ గోస్కొండ సాయి రెడ్డి, రామగల రాములు, పెరుగు మంగమ్మ, గ్రామ పెద్దలు జింక గోపాల్, లక్ష్మణ్, మహేష్ యాదవ్, కొమ్ము ప్రవీణ్, మహిళా సంఘాల సభ్యులు, చిన్నారులు పాల్గొన్నారు.

# పార్క్‌లో చెట్ల నరికి వేయడం పచ్చదనానికి పెద్ద దెబ్బ






- **బీహెచ్ఈఎల్ మాక్ సొసైటీలో నివాసితుల ఆగ్రహం**

**రామచంద్రపురం, ఏప్రిల్ 24, (సిరి న్యూస్):**

భారతి నగర్ డివిజన్ పరిధిలోని బీహెచ్ఈఎల్ మాక్ సొసైటీ (బృందావనం కాలనీ)పార్క్‌లో జరిగిన చెట్ల నరికివేత స్థానికుల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. పచ్చని వాతావరణాన్ని అందించే పార్క్‌లో పెద్దఎత్తున చెట్లను నరికి వేయడం పర్యావరణానికి ముప్పుగా మారిందని నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.స్థానికుల సమాచారం ప్రకారం, ఎటువంటి స్పష్టమైన అనుమతులు లేకుండానే చెట్లను తొలగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. పార్క్‌లో సంవత్సరాలుగా పెరిగిన చెట్లను అకస్మాత్తుగా నరికివేయడం వెనుక అసలు కారణాలేమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది.ఇటీవలి కాలంలో హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో చెట్ల నరికివేతపై వివాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో, ఇలాంటి ఘటనలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. పర్యావరణ నిబంధనలు పాటించకుండా చెట్ల తొలగింపు జరగడం చట్ట విరుద్ధమని నిపుణులు సూచిస్తున్నారు."పార్క్ అంటే ప్రజలకు ఆక్సిజన్ లాంటి ప్రదేశం... అలాంటి చోట చెట్లు నరికేస్తే పిల్లల భవిష్యత్తు ఏంటి?" అంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చెట్ల నరికివేతపై వెంటనే దర్యాప్తు జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే పార్క్‌లో మళ్లీ మొక్కలు నాటి పచ్చదనాన్ని పునరుద్ధరించాలని కోరుతున్నారు.పర్యావరణాన్ని కాపాడటం అందరి బాధ్యత అని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర

- **జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ చిట్టిబాబు**
- **అంగన్‌వాడీ కేంద్రాల వార్షికోత్సవం**

**జోగిపేట, ఏప్రిల్ 24, (సిరి న్యూస్):**

పిల్లల విద్య, ఆరోగ్యం, పోషకాహారం వంటి అంశాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని మున్సిపల్ వైస్ చైర్మన్ చిట్టిబాబు ముదిరాజ్ అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో చదువుతున్న చిన్నారుల సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. శుక్రవారం జోగిపేటలోని తూర్పుగౌని ముదిరాజ్ సంఘ భవనంలో అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.పిల్లల విద్య, ఆరోగ్యం, పోషకాహారం వంటి అంశాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. చిన్నారుల్లో ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి వార్షికోత్సవాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. తల్లిదండ్రులు పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అంగన్‌వాడీ సిబ్బంది సేవలను అభినందించారు. పిల్లల తల్లులకు విజయ పాల ప్యాకెట్స్, గుడ్లు ఇతరత్రా వస్తువులను ఆ పిల్లల తల్లులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు పట్లోళ్ల శ్రీనివాస్ నేనావత్ మేఘరాణి సైలన్, బేగరి శశిరేఖ అనిల్, గడ్డి అరుణ్ కుమార్ అంగన్‌వాడీ టీచర్స్ మరియా, నగ్మా, పుష్పలత, స్వరూప, సరిత, ఆయాలు, చిన్న పిల్లల. తల్లితండ్రులు మైనార్టీ నాయకుడు అడ్డులు పాల్గొన్నారు.



# గ్రామీణాభివృద్ధికి పునాది పంచాయతీరాజ్ వ్యవస్థ

- జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ

**సర్పంచ్ పెంటారెడ్డి**

**గుమ్మడిదల, ఏప్రిల్ 24 (సిరి న్యూస్ ):**



జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పెంటారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజాసేవల పట్ల నిబద్ధతను తెలియజేస్తూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థ గ్రామీణాభివృద్ధికి పునాది అని, గ్రామ స్వయం పాలన బలప డితేనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం తమ ముఖ్య బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ గ్రామ శుభ్రత, నీటి సంరక్షణ, సామాజిక ఐక్యత వంటి అంశాలలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. గ్రామంలో పారదర్శక పాలన కొనసాగించడమే లక్ష్యంగా పని చేస్తామని ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి అందేలా కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సురేష్ యాదవ్, ఉప సర్పంచ్ పాషా అంజాద్ ఖాన్, వార్డు సభ్యులు కుమ్మరి పెంటేష్, నాగులు, శంకర్, ఐలయ్య, ప్రభాకర్, తెలంగాణ ఉద్యమకారుడు కుమ్మరి వెంకటేష్, లక్ష్మీనరసింహారెడ్డి, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేట పురపాలక కో ఆప్షన్ సభ్యుల ఎన్నికలో ఉత్కంఠ





- ముగ్గురు ఏకగ్రీవం - ఒక స్థానానికి పోటీ
- దేమే యాదగిరికి పోటీగా బొర్ర అనిల్ కుమార్, చంద్ర ప్రతాప్

**చివరి నిమిషంలో నామినేషన్.**

**రామాయంపేట, ఏప్రిల్ 23 (సిరి న్యూస్)**

రామాయంపేట పురపాలక సంఘం కో ఆప్షన్ సభ్యుల ఎన్నికల ప్రక్రియలో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. ఉదయం వరకు నాలుగు కో ఆప్షన్ సభ్యులు ఏకగ్రీవం అవుతాయని భావించినా, సాయంత్రం మరో నామినేషన్ దాఖలు కావడంతో ఒక స్థానానికి పోటీ అనివార్యమైంది. మొత్తం నాలుగు స్థానాలకు గానూ మూడు స్థానాలు ఏకగ్రీవం కాగా, ఒక స్థానానికి ఇద్దరు అభ్యర్థులు బరిలో నిలిచారు.

**దేమే యాదగిరికి పోటీగా బొర్ర అనిల్ కుమార్. V.P.చంద్ర ప్రతాప్.**

పురపాలక కార్యాలయంలో శుక్రవారం నామినేషన్ల స్వీకరణ గడువు ముగిసింది .అధికార కాంగ్రెస్ పార్టీ తరపున ఉదయం మైనారిటీ స్థానాలకు మహమ్మద్ గౌస్, ఆసియా సుల్తానా, జనరల్ స్థానానికి దేమే యాదగిరి, జనరల్ మహిళా స్థానానికి చింతల రాధా భవాని నలుగురు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. అయితే గడువు ముగిసే సమయానికి బొర్ర అనిల్ కుమార్,వి.పి. చంద్ర ప్రతాప్ ఇద్దరు నామినేషన్ దాఖలు చేయడంతో ఎన్నికల సమీకరణాలు మారాయి. దేమే యాదగిరికి పోటీగా బొర్ర అనిల్ కుమార్, చంద్ర ప్రతాప్ పోటీలో నిలవడంతో, ఈ స్థానంపై ఉత్కంఠ నెలకొన్నది.

**ఒక స్థానంలో పోటీపై పట్టణంలో చర్చనీయాంశం**

చివరి నిమిషంలో నామినేషన్లు దాఖలు కావడంతో రామాయంపేట పట్టణంలో చర్చ మొదలైంది. ఏకగ్రీవం అవుతుందని ఆశించిన నాయకులకు ఈ పరిణామం షాక్ ఇచ్చింది .ఎన్నికల అధికారులు నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసు కోనున్నారు. పట్టణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అభ్యర్థులు వ్యవహరించాలని పలువురు కోరుతున్నారు.

**మున్సిపల్ మేనేజర్ రఘువరన్ వివరణ.**

రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో నాలుగు కో ఆప్షన్ సభ్యులను ఎన్నుకోవాల్సి ఉందని మున్సిపల్ మేనేజర్ రఘువరన్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఐదు గంటల వరకు అభ్యర్థులు నామినేషన్లను సమర్పించారని, మొత్తం నలుగురు సభ్యులకు గాను ఆరు నామినేషన్లు దాఖలు అయ్యాయని తెలిపారు. అయితే నాలుగింటిలో మూడు కో ఆప్షన్ పదవులు ఏకగ్రీవం అయ్యాయని తెలిపారు ఒక కో ఆప్షన్ పదవికి మాత్రం మూడు దరఖాస్తులు రావడం వల్ల పోటీ ఏర్పడిందని తెలిపారు. ఎలక్షన్ ఎప్పుడు అనేది త్వరలోనే తేదీ ప్రకటిస్తామని తెలిపారు.

# వేసవి నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

- డి.ఎం.హెచ్.ఓ
- ధర్మారం పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డాక్టర్ శ్రీరామ్.

**రామాయంపేట, ఏప్రిల్ 23 (సిరి న్యూస్)**



వేసవి వడగాలుల నేపథ్యంలో వైద్యులు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరాం అన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేపట్టారు. ఆసుపత్రిలోని మందుల నిల్వలను పరిశీలించిన ఆయన, ప్రస్తుతం నెలకొన్న ఎండల దృష్ట్యా అత్యవసరమైన ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, ఐ.వి ఫ్లూయిడ్స్ నిల్వలను పరిశీలించారు. ఎక్కడా నిల్వల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తీవ్రమవుతున్న వేడి గాలులు, ఎండల నేపథ్యంలో ప్రజలకు వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. వడదెబ్బకు గురైన వారికి అందించాల్సిన ప్రాథమిక చికిత్స, ద్రవ పదార్థాల నిర్వహణ గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఆసుపత్రిలో కొనసాగుతున్న వివిధ ఆరోగ్య పథకాలకు సంబంధించిన , రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మా పార్టీని విమర్శించే స్థాయి మీకు లేదు

- కాంగ్రెస్‌పై విమర్శలు తగవు
- ఎన్నికల్లో మా సత్తా చూపిస్తాం: గుమ్మడిదల కాంగ్రెస్ నేతలు
- జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం
- కాట శ్రీనివాస్ గౌడ్‌పై విమర్శలు అనుచితం
- మున్సిపల్ చైర్మన్ కోల్పోయిన తిరిగి బలంగా వస్తాం
- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయడంకా ఖాయం
- మండల పార్టీ అధ్యక్షులు నర్సింగరావు

**గుమ్మడిదల, ఏప్రిల్ 24 (సిరి న్యూస్ ):**



ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి వరకు పోయి మాట్లాడడం మీ స్థాయికి తగ్గదని మీ స్థాయిని ఆలోచించి విమర్శలు చేయాలని గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగ రావు సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన గుమ్మడిదలలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక రాష్ట్రాన్ని పరిపాలించే ప్రతినిధిని విమర్శించే ముందు తన స్థాయిని మర్చిపోయి విమర్శిస్తున్నారని అన్నారు. మీరు చేసే పనిలో విధివిధానాలు మాకు తెలుసు అవగాహన రాహిత్యంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదని అన్నారు. పార్టీని విమర్శించే స్థాయి మీకు లేదని తిరిగి ఎదుర్కొనే సత్తా మా పార్టీకి ఉందని అన్నారు. కానుకుంట నుండి నూతనకల్ వరకు రోడ్డు మరమ్మత్తులకు పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మంత్రి దామోదర్ రెడ్డి దృష్టికి తీసుకు పోవడంతో నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. కాట శీనన్నను విమర్శించే స్థాయి దగిన నాయకులు ఎవరూ మండలంలో లేరని అన్నారు. మేమందరం సమిష్టిగా లేకపోవడం మూలానే మున్సిపల్ చైర్మన్ కోల్పోయామని తిరిగి వచ్చే ఎన్నికలలో తమ సత్తా చూపిస్తామని అన్నారు. త్వరలో జరిగే జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపించి కైవసం చేసుకోవడం ఖాయమని గుమ్మడిదల మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ మూడు చింతల నరేందర్ రెడి మాటాడుతూ పారీ ఇన్చారి సీనన్న విమర్శించే ముందు తన స్థాయిని మర్చిపోయి విమర్శిస్తున్నారని వారికి తగదని అన్నారు. ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలలో ఒక్క అవకాశం మీకు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ విజయ డంకా మోగించి అన్ని స్థానాలను కైవసం చేసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు గోకర్ నిర్మల, వరలక్ష్మి సర్పంచులు పెంటారెడ్డి మహిపాల్ రెడ్డి, విజయ భాస్కర్, పటాన్చెరువు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కాల రాహుల్ గుప్తా, వీరభద్ర స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గోవర్ధన్ గౌడ్, వీరారెడ్డి, తులసీదాస్, బాలరాజ్ యాదవ్, ఆకుల ఆంజనేయులు, లక్ష్మి నరసింహారెడ్డి, కుమ్మరి వెంకటేష్, పాష, సుధాకర్, జీడీ మహేందర్. బాల్ రెడి తదితరులు పాలొన్నారు.

# నేడు నర్సాపూర్లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**కొల్చారం ఏప్రిల్ 24( సిరి న్యూస్)**



తాసిల్దార్ శ్రీనివాస్ చారి కొల్చారం మండలం పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన 62 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు మంజూరు చేయనున్నట్లు తాసిల్దార్ శ్రీనివాస్ చారి అన్నారు శనివారం నాడు నర్సాపూర్ పట్టణానికి ఇంచార్జ్ మంత్రి వివేక్ స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయనున్నట్లు ఈ సందర్భంగా ఒక ప్రకటనలో తెలిపారు

# నేడు ఉచిత వైద్య శిబిరం

**మహిళలు చిన్నపిల్లలు సద్వినియోగం చేసుకోండి**

**సర్పంచ్ దేవన్న గారి శేఖర్**

**కొల్చారం ఏప్రిల్ 24 (సిరి న్యూస్)**



మండల కేంద్రమైన కొల్చారంలో శనివా నీళ్ళురం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు మహిళలకు చిన్న పిల్లలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ దేవన్న గారి శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు గ్రామ ప్రజలందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు

# ఎల్లమ్మ కళ్యాణానికి మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక,



**రామాయంపేట,(నిజాంపేట) ఏప్రిల్ 24(సిరి న్యూస్):**

మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవానికి హాజరు కావలసిందిగా ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం రోజున మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి కి ఆహ్వాన పత్రికను అందజేశారు. కళ్యాణ మహోత్సవం వచ్చే మే నెల 3 నుంచి 5 వరకు ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. అమ్మవారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఈ కళ్యాణ మహోత్సవానికి తప్పకుండా హాజరైతానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకుడు కులస్తులు స్వామి గౌడ్, రామాగౌడ్, సిద్దగౌడ్, శ్రీకాంత్, చంద్రకాంత్ తదితరులు ఉన్నారు.

# రాజ్యాంగ చట్ట సవరణ.. ప్రాధాన్యతపై చర్చ




**రామాయంపేట,(నిజాంపేట) ఏప్రిల్ 24(సిరి న్యూస్):**

జాతీయ పంచాయతీల దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గురువారం రోజు ఆయా సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామసభలు ఏర్పాటు చేసి ఓడిఎఫ్ ప్లస్ గ్రామ వివరాలు, పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2026-27 సంవత్సరం సంబంధించిన అంశాలను అన్ని గ్రామాల్లో చదివి వినిపించారు. అందులో భాగంగా మండలంలోని రాంపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు ఎంపీడీవో హాజరై మాట్లాడారు సమస్యలను ఆయా గ్రామ ప్రజలు పరిష్కరించుకోవాలని అలాగే ప్రతి గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పూర్తిగా నిషేధించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రజినీకాంత్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు, పంచాయతి కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా రామ్ చందర్ జన్మదిన వేడుకలు

**మునిపల్లి ఏప్రిల్ 24 (సిరి న్యూస్)**




తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సోదరుడు రామ్ చందర్ రాజనర్సింహ శిలారపు జన్మదిన వేడుకలు ఘనంగా నిర వ్వహించారు. బంజారాహిల్స్‌లోని తన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మునిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రసూల్ పటేల్, తనయుడు మహమ్మద్ రాహిబ్ పటేల్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బొక్కే, శాలువాతో రామచందర్ రాజనర్సింహ శిలారపును సన్మానించి, కేక్ కట్ చేయించారు.

# కో ఆప్షన్ స్థానాన్ని దళితులకు కేటాయించాలి

- ఎంఆర్పిఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు మల్యాల కిషన్ డిమాండ్.

**రామాయంపేట, ఏప్రిల్ 23 (సిరి న్యూస్)**



రామాయంపేట మున్సిపాలిటీలో భర్తీ చేస్తున్న కో ఆప్షన్ సీటులో ఒక సీటు ఎస్సీలకు కేటాయించాలనీ ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు మల్యాల కిషన్ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం ఆయన విలేకరులకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.రామాయంపేట మున్సిపాలిటీలో కో ఆప్షన్ సభ్యులను నియమిస్తున్న తరుణంలో రామాయంపేట కు నాలుగు కో ఆప్షన్ మెంబర్స్ ఉన్నాయని, అందులో రెండు సీట్లు మైనార్టీలకు ఉండగా ఇంకో రెండు సీట్లు ఎవరికైనా ఇవ్వొచ్చు అని చెప్పారు కాబట్టి రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ఎస్సీల జనాభా ఎక్కువ ఉందని, ఈ నేపథ్యంలో తప్పకుండా ఎస్సీల ప్రాతినిధ్యం కావాలి కాబట్టి ఎస్సీ కి ఒక సీటు కేటాయించాలన్నారు గతంలో కూడా కో ఆప్షన్ లో ఒక సీటు ఎస్సీలకు కేటాయించడం జరిగిందనీ కాబట్టి ఇప్పుడు కూడా తప్పకుండా ఒక ఎస్సి అభ్యర్థికి కో ఆప్షన్ సభ్యులుగా నియమించాలని ఎమ్మార్పీఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లుమల్యాల కిషన్ మాదిగ తెలిపారు

## నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**ఆసిఫాబాద్ (సిరిన్యూస్):**

విద్యావంతులైన నిరుద్యోగ యువత నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి పొందే అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో సంక్షేమ వారోత్సవాలలో భాగంగా నిరుద్యోగ యువతీ యువకులకు ఏర్పాటు చేసిన నైపుణ్యాభివృద్ధి అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చదువుకున్న నిరుద్యోగ యువత జీవితంలో స్థిరపడాలంటే నైపుణ్యాభివృద్ధి పెంపొందించుకోవాలని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా కార్పొరేట్ కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పించి మంచి స్థాయిలో జీతాలు అందిస్తున్నాయని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ద్వారా నిరుద్యోగ యువతకు ద్విచక్ర వాహనాల రిపేరింగ్, సెల్ ఫోన్ రిపేరింగ్, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, హౌస్ వైరింగ్, ప్లంబింగ్, శానిటరీ, కంప్యూటర్, ట్యాలీ, అకౌంటింగ్, మహిళలకు కుట్టు మిషన్, ఆభరణాల తయారీ, బ్యూటీ పార్లర్, మగ్గం పనులు, జ్యూట్ బ్యాగుల తయారీ వంటి వాటిపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తద్వారా గ్రామాలలో, పట్టణాలలో ఉపాధి పొందవచ్చని తెలిపారు. ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం గోడప్రతులను ఆవిష్కరించారు. జిల్లాలో మైనారిటీ గురుకుల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో మంచి ప్రతిభ కనబరిచిన వారిని శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారులు రమాదేవి, అశోక్, సురేష్, నదీమ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

## భగీరథ మహర్షి సేవలు భారతీయ సంస్కృతిలో చిరస్మరణీయం

**జిల్లా కలెక్టర్ కె.హరిత**

**ఆసిఫాబాద్ (సిరిన్యూస్):**



భగీరథ మహర్షి సేవలు భారతీయ సంస్కృతిలో చిరస్థాయిగా నిలిచిపోయాయని, అన్ని చదువు చేసిన తపస్సు, కృషి, పట్టుదల అందరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, అధికారులతో కలిసి భగీరథ మహర్షి చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తలపెట్టిన పనిని పూర్తి చేసే వరకు పట్టుదలతో ప్రయత్నించాలని, సమాజ అభ్యున్నతికి అంకితభావంతో పనిచేయడంలో భగీరథ మహర్షి జీవితం స్ఫూర్తిదాయకమని తెలిపారు. అనంతరం జిల్లాలోని రైతుల నమోదు ప్రక్రియ పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. జిల్లాలోని ప్రతి రైతు తమ వివరాలను నమోదు చేసుకోవాలని, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా, రైతు భీమా వంటి ప్రభుత్వం పథకాల ఫలాలు అర్హులైన రైతులకు అందే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. రైతు భరోసా, రైతు బీమా పథకాల ద్వారా రైతులకు ఆర్థిక భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, పథకాల అమలులో పెండింగ్ లేకుండా చూసుకోవాలని తెలిపారు. రైతులు ఎదుర్కొనే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి రైతు తన వివరాలు నమోదు చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి నదీమ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, అదనపు సంచాలకులు మనోహర్, ఉద్యానవన అధికారి నదీమ్ అహ్మద్, వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- ఆర్టీసీ కార్మికుల సమ్మెకు పిఆర్టీయు సంపూర్ణ మద్దతు
- పిఆర్టియు మెదక్ జిల్లా అధ్యక్షులు మేడి సతీష్ రావు

**మెదక్ ఏప్రిల్,24(సిరిన్యూస్)**



ఆర్టీసీ కార్మికుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మేడి సతీష్ రావు పేర్కొన్నారు.ఆర్టీసీ కార్మికుల దీక్షా శిబిరం వద్ద నిన్న ఆత్మబలిదానం చేసుకున్న ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ చిత్రపటానికి పూల మాలవేసి సంతాపం వ్యక్తం ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మేడి సతీష్ రావు మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యలు అన్నింటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ కార్మికులు ఎవరు కూడా బలిదానాలు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ కార్మికుల పోరాటానికి పిఆర్టీయు తరుపున పూర్తి మద్దతు ప్రకటించారు. ప్రభుత్వం వెంటనే ఆర్టీసీ కార్మికులను చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యా నాయక్, గౌరవ అధ్యక్షులు సబ్బని శ్రీనివాస్ టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్. ఆర్టీసీ యూనియన్ నాయకులు మేడి రాధాకృష్ణ రావు,ఎస్టీయు జిల్లా అధ్యక్షులు అక్కంగారి రాజగోపాల్ గౌడ్, మరియు ఇతర బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతి బాధాకరం

- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి..
- ఆర్టీసీ కార్మికులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది.

**మెదక్ ఏప్రిల్,24(సిరిన్యూస్)**



ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆత్మహత్యకు పాల్పడటం అత్యంత బాధాకరమని పేర్కొంటూ,మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ దుర్ఘటన వారి కుటుంబానికి తీరని లోటని అన్నారు.ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, న్యాయమైన హక్కుల కోసం వారు చేస్తున్న పోరాటం సమంజసమని, అయితే ఆ పోరాటంలో ప్రాణాలను కోల్పోవడం సరైంది కాదని స్పష్టం చేశారు. "పోరాటం చేయాలి... గెలవాలి... కానీ బతికి ఉండాలి. ఒక వ్యక్తి తీసుకునే తప్పుడు నిర్ణయం మొత్తం కుటుంబాన్ని చీకటిలోకి నెడుతుందన్నారు. మీరే మీ కుటుంబానికి ధైర్యం, మీరే వారి బలం" అని పేర్కొన్నారు.ఆర్టీసీ కార్మికులారా ధైర్యంగా ఉండాలని, ఎలాంటి ఆత్మహత్యల వంటి అతి నిర్ణయాలకు పాల్పడ వద్దని విజ్ఞప్తి చేశారు. సమస్యలు ఎంత పెద్దవైనా, వాటికి పరిష్కారం ప్రాణాలు తీసుకోవడం కాదని, ధైర్యంగా నిలబడి పోరాడితేనే న్యాయం సాధ్యమవుతుందని తెలిపారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, ఎన్నికల సమయంలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి,తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు."ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కావు. అవి కుటుంబానికి మరింత బాధను మిగుల్చే నిర్ణయాలు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి. కలిసి పోరాడుదాం... న్యాయమైన హక్కులను సాధించుకుందాం. కార్మికుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుంది" అని పునరుద్ఘాటించారు.శంకర్ గౌడ్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు.

# మినీ ట్యాంక్ వద్ద వృధా నీటికి అడ్డుకట్ట

- సత్యనారాయణ జోక్యంతో తాత్కాలిక పరిష్కారం

**గుమ్మడిదల, ఏప్రిల్ 24 (సిరి న్యూస్ ):**



గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి గ్రామపంచాయతీలోని 9వ వార్డులో మినీ ట్యాంక్‌కు సంబంధించి నీటి సరఫరా వ్యవస్థలో జరుగుతున్న తీరు వల్ల నీటి సమస్య ఎదురవుతుందని గ్రామానికి చెందిన ఎడ్లకాడి సత్యనారాయణ నల్లాలు బిగించి ఆదర్శంగా నిలిచాడు. వార్డు పరిధిలోని మినీ ట్యాంక్‌కు కొత్తగా పైపులు అమర్చే పనులు జరుగుతున్నప్పటికీ సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల కొందరు వ్యక్తులు పైపులను తీసి నేరుగా ఇండ్లలోకి పైపులు వేసుకుని నీటిని పట్టుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈ చర్యల వల్ల గ్రామానికి సరఫరా కావాల్సిన తాగునీరు వృథా అవుతుండటమే కాకుండా ఇతరులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. సమస్యను గుర్తించిన సత్యనారాయణ స్వయంగా ముందుకు వచ్చి పైపులను సరిచేసి నల్లాలను అమర్చడంతో పాటు ఒక వైపు సిమెంట్ వేసి నీటి లీకేజీని నివారించారు. సఫాయి సిబ్బందికి ఈ విషయాన్ని తెలియజేసినా సరైన స్పందన రాలేదని ఆయన తెలిపారు. మినీ ట్యాంక్ వంటి ప్రజా సౌకర్యాలను కొందరు వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం ఆపేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గ్రామపంచాయతీ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి, నీటి సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- జిల్లా ఎస్పీ ప్రతిమా సింగ్

**మెదక్ ఏప్రిల్,24(సిరిన్యూస్)**



నిరుపేదల సొంత ఇంటి కళను నెరవేర్చడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తీసుకొచ్చిందని మెదక్ కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.మెదక్ మండలం శివాయపల్లి గ్రామంలో శుక్రవారం పండుగ వాతావరణంలో లబ్ధిదారుల ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని ఇందిరమ్మ గృహాన్ని కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల సంక్షేమ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు జరుగుతున్నాయని ఈ కార్యక్రమంలో భాగంగా శివాయపల్లి గ్రామంలో ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు తోట లక్ష్మి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పక్కాగా పారదర్శకంగా జరుగుతుందన్నారు. సొంత స్థలం ఉండి ఇల్లు లేని వారికి మొదటి ప్రాధాన్యతగా గుర్తించి వారికి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మల నిర్మాణం కోసం ప్రభుత్వం విడుతల వారీగా నిధులు ఒక్కో గృహ నిర్మాణానికి ఐదు లక్షలు అందించడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు 750 ఇందిరమ్మ ఇండ్లు పూర్తయ్యాయని, మిగిలిన వారు కూడా త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు 650 ఇండ్లు గృహప్రవేశాలు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, హౌసింగ్ పీడీ మాణిక్యం, సర్పంచ్ అధికారులు మరియు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాల పెంపొందించాలి

- విద్యామిత్ర కార్యక్రమంపై వెబ్ ఎక్స్ ద్వారా కలెక్టర్ కీర్తి చేకూరి దిశానిర్దేశం



రాజమహేంద్రవరం, ఏప్రిల్ 24

తూర్పుగోదావరి జిల్లాలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల అభ్యసన సామ ర్థ్యాలను పెంపొందించేందుకు చేపట్టిన "విద్యామిత్ర" కార్యక్రమాన్ని వేసవి కాలంలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి, డివిజనల్ విద్యాధికారి, మండల విద్యా అధికారులతో నిర్వహించిన వెబ్ ఎక్స్ సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో పఠనాసక్తి పెంపొందించడం అత్యంత అవసరమని, చిన్న వయసులోనే సృజనాత్మకతను పెంపొందించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని 813 ప్రాథమిక పాఠశాలల్లో 1 నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులలో (జి ఎఫ్ ఎల్ ఎన్) పునాది భాషా మరియు సంఖ్యా నైపుణ్యాల హామీ కార్యక్రమం పూర్తయినప్పటికీ ఇంకా అభ్యసన సామర్థ్యాల్లో వెనుకబడిన విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని "విద్యా మిత్ర" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రోజుకు రెండు గంటలపాటు గ్రామ స్థాయిలోనే బోధన అందించబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, విశ్రాంతి ఉద్యోగులు, చదువుకున్న యువత, మహిళలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని, ఇప్పటివరకు 729 మంది విద్యామిత్ర వాలంటీర్లు తమ సుముఖత తెలియజేసినట్లు వివరించారు. ఈ వాలంటీర్లను "విద్యామిత్ర బోధకులు"గా పిలుస్తామన్నారు. వేసవి అనంతరం పాఠశాలలు ప్రారంభమైనప్పుడు విద్యార్థులు మరింత అభ్యసన సామర్థ్యాలతో ముందుకు రావడం లక్ష్యంగా ఈ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు. విద్యామిత్ర కార్యక్రమం ఈ నెల 27వ తేదీ నుండి అన్ని గ్రామాలలో ప్రారంభం కానున్నట్లు అందులో భాగంగా ఈ నెల 24 న మండల స్థాయిలో ఎంఈఓల ఆధ్వర్యంలో వాలంటీర్లకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించాలన్నారు. జిల్లాలోని ప్రాథమిక పాఠశాలల్లో మొత్తం 30,481 మంది విద్యార్థులు చదువుతున్నారని, వారిలో అభ్యసన లోపాలు ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శిక్షణ అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఆట స్థలం కలిగిన 659 పాఠశాలలను వినియోగిస్తూ విద్యామిత్ర సెంటర్లను సమర్థంగా నిర్వహించాలని సూచించారు. ప్రతిరోజూ విద్యార్థుల హాజరు వివరాలను పాఠశాల వారీగా సమీకరించి నివేదిక అందచేయాలని స్పష్టం చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో నమోదైన 5 సంవత్సరాల పిల్లలను తప్పనిసరిగా 1వ తరగతిలో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. మండలంలోని అన్ని అధికారులు, ఉపాధ్యాయులు కలిసి ఎన్‌రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించి, ప్రభుత్వ పాఠశాలలలో చేరికలు పెంచేలా కృషి చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు.

# జగన్ వ్యాఖ్యలు రాష్ట్ర అభివృద్ధికి ముప్పు

సానా సతీష్ బాబు

అమరావతి, ఏప్రిల్



రాష్ట్రంలో పారిశ్రామిక వాతావరణాన్ని దెబ్బతీసే విధంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ముప్పుగా మారుతున్నాయని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆందోళన వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, ఎన్ని అడ్డంకులు వచ్చినా రాష్ట్ర పురోగతిని ఎవరూ ఆపలేరని ఆయన స్పష్టం చేశారు. దళితులపై జరుగుతున్న హింసకు బాధ్యులైన వారిని రక్షించే విధంగా వైఎస్ఆర్సిపి వ్యవహరిస్తుందన్నారు. వైఎస్ఆర్సిపి కుల వివాదాలను రెచ్చగొట్టడం, హత్య రాజకీయాలను ప్రోత్సహించడం, రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే చర్యలకు పాల్పడుతోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇటువంటి చర్యలను ప్రజలు గమనిస్తున్నారని, ఇటీవల జరిగిన ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితం చేయడం ద్వారా తమ అభిప్రాయాన్ని ప్రజలు వెల్లడించారన్నారు. ఇటీవల వీళ్ళ కరపత్రిక ప్రచురించిన కథనాల ద్వారా కాపు, కమ్మ వంటి కులాల మధ్య విభేదాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇది ప్రమాదకర ధోరణి అని హెచ్చరించారు. గోదావరి జిల్లాలు ఎప్పటినుంచో శాంతియుతంగా ఉన్నాయని, అక్కడ కుల వివాదాలను సృష్టించే ప్రయత్నాలను ప్రజలు సహించరని ఆయన స్పష్టం చేశారు. హత్య రాజకీయాలు వైఎస్ఆర్సిపి నాయకత్వానికి సహజంగా మారాయని విమర్శిస్తూ, ఇటీవల జరిగిన ఘటనలు కూడా అదే విషయాన్ని నిరూపిస్తున్నాయని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతున్న సమయంలో పోలవరం ప్రాజెక్ట్, అమరావతి నిర్మాణం, కొత్త పరిశ్రమల ఏర్పాటు వంటి కీలక కార్యక్రమాలను అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. భవిష్యత్తులో ప్రజలు మరింత కఠినమైన తీర్పు ఇస్తారని, వైసీపీకి వచ్చిన 11 సీట్లను ఒక సీటుకు పరిమితం చేసేలా నిర్ణయం తీసుకుంటారని సానా సతీష్ బాబు హెచ్చరించారు.

# కులాన్ని సంఘాలను అడ్డుపెట్టి డబ్బులు కాజేశారు

తిరుమల తిరుపతి కురుబకుల సేవా సంఘం అధ్యక్షులు రెడ్డి కుమార్ గౌడ్

తిరుపతి ప్రెస్ క్లబ్ ఏప్రిల్




శ్రీ భక్త కనకదాసు విగ్రహ స్థాపనకు సేకరించిన విరాళాలను బ్యాంకుల్లో జమ చేయకుండా స్వ తహాగా విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ ఆజేశారని తిరుమల తిరుపతి కురుబకుల సేవా సంఘం అధ్యక్షులు రెడ్డి కుమార్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తిరుపతి కురుబ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్ట ఏర్పాటులో జరిగినటువంటి ఆడిటింగ్ తో కూడిన అకౌంట్స్ సభ్యులకు తెలియజేయకుండా,మంగిరి రెడ్డప్ప,విగ్రహ స్థాపన కన్వీనర్లు అయినటువంటి వెంకటప్ప,పోతప్ప, నంజుండప్ప,వలిగట్ల వెంకటరమణ,కొల్లె రెడ్డి కుమార్ అను నేను కన్వీనర్ గా పేరుకు మాత్రమే ఉన్నానని,వాళ్ళు కులం పేరుతో విరాళాలు సేకరించిన సొమ్ముని తినేశారని కొల్లే ఆరేళ్ల రెడ్డి కుమార్ ఆరోపించారు.నూతన కమిటీ ఏర్పాటు అయ్యేంత వరకు కుల సంఘం పేరుతో ఎటువంటి సన్మాన కార్యక్రమాలు, బహిరంగంగా ఒక సంఘం పేరుతో నిర్వహించవద్దని చెప్పారు.సంఘంలోని కొంతమంది వ్యక్తులు కులం పైన అభిమానంతో విరాళాలను ఇస్తే,అటువంటి దాతల సొమ్మును దుర్వినియోగం చేసే హక్కు విగ్రహ స్థాపన కమిటీకి లేదని తెలియజేశారు.సభ్యుల ఆమోదం లేకుండా ఎటువంటి మీటింగులు పెట్టిన అడ్డుకుంటామని హెచ్చరించారు.విగ్రహ స్థాపన కమిటీ పేరుతో కన్వీనర్లు, కోకన్వీనర్లు,సన్మానాల పేరుతో కొత్త నాటకానికి తెర తీశారని పేర్కొన్నారు.విగ్రహ స్థాపనలో ఏర్పడ్డ సమస్యలను నివృతి చేసిన తర్వాతే నూతన కమిటీలు, విరాళాలు ఇచ్చిన దాతలకు సన్మానాలు,సంఘం కోసం కష్టపడ్డ వ్యక్తులను మొదటగా గౌరవించుకోవాలని సూచించారు.బీసీ సంక్షేమం, జౌళి,వస్త్ర పరిశ్రమ శాఖ మంత్రి సవితమ్మ నాన్న జ్ఞాపకార్థం తిరుపతిలో ఉచితంగా విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందనిఅన్నారు.సవితమ్మకు తిరుమల తిరుపతి కురుబ సంఘం సభ్యుల ద్వారా కృతజ్ఞతలు, ధన్యవాదాలు, తెలియజేస్తున్నామన్నారు.మంత్రి సహకారంతో ఏర్పాటుచేసిన విగ్రహ శిలాఫలకం పైన తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి పేరును ఎందుకు పెట్టారో సూచించాలని మంత్రి కోరినా ఇంతవరకు సమాధానం లేదని అన్నారు.సంఘం ముందుకు వెళ్లాలంటే సభ్యుల సమిష్టి నిర్ణయం తీసుకుంటేనే సంఘం ముందుకు నడుస్తుందని,నాయకులుగా వ్యవహరించిన వ్యక్తులు వల్ల సంఘం ముందుకు వెళ్లదని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వల్లిగట్ల వెంకటరమణ, అధ్యక్షులు కే రెడ్డి కుమార్, కోశాధికారి ఆవుల రవీంద్ర, కొల్లె ఇంద్ర కుమార్,రాచపల్లి రమేష్, రవీంద్ర,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌జిఓ నాయకులు వెంకట్రామరెడ్డి డిస్మిస్‌ను రద్దు చేయాలి

తిరుపతి ఏప్రిల్ 24



సెక్రటేరియట్ ఎన్‌జిఓ నాయకులు వెంకట్రామరెడ్డిని క్రమశిక్షణా చర్యల సాకుతో డిస్మిస్ చేయడాన్ని సిఐటియు ఖండిస్తున్నది. ఆ డిస్మిస్‌ను రద్దు చేసి ఆయన్ను విధుల్లో కొనసాగించాలని సిఐటియు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నది. ఈ చర్య రాజకీయ కక్షతో, ప్రభుత్వం ఉద్యోగులను బెదిరించడానికి పాల్పడుతున్న అక్రమ చర్యగా భావిస్తున్నాము. ఏనాడో బ్రిటీష్ కాలంలో రూపొందించిన బానిస కాండక్ట్ రూల్స్‌ను నేటి వరకూ మన రాష్ట్రంలో పరిపాలన సాగించిన వివిధ పార్టీల ప్రభుత్వాలు, పాలకులు అమలు చేస్తున్నారు. బ్రిటన్‌తో సహా వివిధ దేశాల్లో ప్రభుత్వ ఉద్యోగులకు రాజకీయ హక్కులు ఉన్నాయి. మన రాష్ట్రంలో పొలిటికల్ హక్కులు లేకుండా చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు కూడా మన దేశంలో పౌరులే. రాజ్యాంగ హక్కులన్నీ వారికి వర్తిస్తాయి. కావున సమాజంలో భాగంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు కూడా రాజకీయ హక్కులు వర్తింపచేయాలని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాన్ని సిఐటియు డిమాండ్ చేస్తున్నది. రాష్ట్రంలోని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు,వారి జేఏసీ లు ఇప్పటికైనా ప్రభుత్వ ఉద్యోగులకు రాజకీయ హక్కులు కల్పించేలా కార్యాచరణ నిర్వహించడం మంచిదని సిఐటియు వారికి విజ్ఞప్తి చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఉద్యోగులపై, ఉద్యోగ సంఘాలపై దాడి చేస్తున్నాయి. దీనిపై ఐక్యంగా పోరాడి రాజకీయ హక్కులు సాధించుకోవటానికి అట్టి కార్యాచరణకు సిఐటియు సంపూర్ణ మద్దతునిస్తుందని కందారపు మురళి అన్నారు.

# తుమ్మల వారి పల్లెలో వృద్ధాశ్రమాన్ని ప్రారంభం

బెత్ షోలోమ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలను కొనియాడిన ఎంపీ, ఎమ్మెల్యేలు

చిత్తూరు ఏప్రిల్ 24

చిత్తూరు నియోజకవర్గం, గుడిపాల మండలం, తుమ్మల వారి పల్లెలో బెత్ షోలోమ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన వృద్ధాశ్రమాన్ని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ముఖ్య అతిథులుగా హాజరై, ప్రారంభించారు. అంతకుముందు తుమ్మ< ల వారి పల్లి గ్రామానికి చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలకు బెత్ షోలోమ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడారు. ఆదరణ కోల్పోయి, నిరాదరణకు గురైన వృద్ధులకు బెత్ షోలోమ్ చారిటబుల్ ట్రస్ట్ బాసటగా నిలవడం అభినందనీయమన్నారు. ఇలాం టి స్వచ్ఛంద సేవా సంస్థలు సమాజానికి అవసర మన్నారు.



# మాకు దారి సౌకర్యం కల్పించండి...

న్యాయం చేయకుంటే ఆత్మహత్య మాకు శరణ్యం అంటున్న రైతులు



యస్ఆర్ పురం ఏప్రిల్

శ్రీరంగరాజపురం మండలం పద్మాపురం గ్రామ రైతులు మాకు దారి సౌకర్యం కల్పించండి... లేకుంటే మేము ఆత్మహత్య చేసుకుంటామంటూ తమ ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల కథనం మేరకు పద్మాపురం రెవిన్యూ లెక్క దాఖలలో బిసి కులానికి చెందిన సుమారు 10 కుటుంబాలకు సెటిల్మెంట్ భూమి, రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 20 ఎకరాలు డీకేటి పట్టా మంజూరు చేసింది.పద్మాపురం గ్రామానికి చెందిన మాధవ నాయుడు, వాసుదేవ నాయుడు, లతీఫ్ నాయుడు మొదలగు అగ్రకులానికి చెందిన వ్యక్తులు మా పొలానికి దారి సౌకర్యం లేకుండా అడ్డగించి రహదారిని పూడ్చివేసే పనులు చేస్తున్నారు. సంబంధిత విషయంపై జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, తాసిల్దార్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కి పలుమార్లు వింత పత్రం సమర్పించిన ప్రయోజనం శూన్యం మన్నారు. మాపై ఎందుకు ఇంత వివక్ష మేము బిసి కులానికి చెందిన వారము కాబట్టి మాకు రహదారి లేకుండా చేస్తున్నారని వారన్నారు. మేమందరం టిడిపి పార్టీకి చెందిన వారిమే,టిడిపి పార్టీలో ఉన్న కొంతమంది నాయకులు మా కడుపు కొడుతున్నారు. మా భూములు కు రహదారి సౌకర్యం కల్పించకపోతే ఇక్కడే మేము ఆత్మహత్య చేసుకుంటామంటూ కాలువలోనే టెంట్లు వేసుకుని నిరాహార దీక్ష చేశారు.అధికారులు ఇకనైనా స్పందించి వారి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# నగరంలో ఆరోగ్యాధికారి విస్తృత తనిఖీలు.



తిరుపతి ఏప్రిల్ 24

నగరంలోని వివిధ హోటల్స్, ఫుడ్ సెంటర్లపై నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి డాక్టర్ యువ అన్వేష్ నేతృత్వంలో శనివారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఆహార పదార్థాల పంపిణీలో తగిన నాణ్యత లేదనే పిర్యాదులపై శుక్రవారం పలు హోటల్స్ పై హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఫుడ్ అండ్ సేఫ్టీ కంట్రోల్ బోర్డ్ అధికారి మద్దిలేటి సిబ్బందితో కలసి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ మాట్లాడుతూ నగరంలోని హోటల్స్ లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు విక్రయించినట్లు పిర్యాదులు అందడంతో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. తాము నిర్వహించిన తనీకీల్లో నమ్మలేని నిజాలు వెలుగు చూశాయని తెలిపారు. ముగ్గిన మటన్, కుళ్ళిపోయిన చికెన్, పాసిపోయిన గుడ్లు వంటివి కనిపించాయని తెలిపారు. ఇలా వచ్చిన వాటిని పరీక్షలకు పంపామని తెలిపారు. ఫలితాలు వచ్చే వరకు హోటల్స్ మూసివేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఇలాంటి ఆహార పదార్థాలు స్వీకరించడం వలన రోగాల పాలు అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ తనికీల్లో ఫుడ్ అండ్ సేఫ్టీ కంట్రోల్ బోర్డ్ మెంబెర్స్, నగరపాలక సంస్థ సిబ్బంది ఉన్నారు.

# ఆన్ లైన్ రమ్మీ వ్యసనం... ఐదుగురి ప్రాణాలు బలి!

తిరుపతి కుటుంబ విషాదం వెనుక దాగిన ఆర్థిక కష్టాలు

తిరుపతి, ఏప్రిల్ 24



తిరుపతి జిల్లాలో జరిగిన ఐదుగురి మృతి కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. ఆన్ లైన్ రమ్మీ వ్యసనంతో అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఓ వ్యక్తి తన కుటుంబాన్ని మొత్తం బలితీసుకున్న హృదయ విదారక ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, నారాయణవనం మండలం వెంకటకృష్ణపాలెంకు చెందిన మోహన్ అనే వ్యక్తి బుధవారం తన తల్లి చంద్రకళ, భార్య హరితలను ఇంట్లోనే హత్య చేశాడు. అనంతరం స్కూల్ కు వెళ్లి, మావయ్య చనిపోయాడని అబద్ధం చెప్పి తన ఇద్దరు పిల్లలు కౌశిక్ (14), హరిణి (12)లను ఇంటికి తీసుకొచ్చాడు. పిల్లలను ఇంట్లోకి వెళ్లనీయకుండా స్కూటీపై బయట తిప్పి, చివరకు రైలు పట్టాల వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ మోహన్ వేగంగా వస్తున్న రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సమయంలో తండ్రిని కాపాడే ప్రయత్నంలో పిల్లలిద్దరూ రైలు ఢీకొని అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.

### ఆన్ లైన్ రమ్మీతో రూ.40 లక్షల అప్పులు

మోహన్ కొంతకాలంగా ఆన్ లైన్ రమ్మీకి బానిసై రూ.40 లక్షల వరకు అప్పులు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఉన్న ఆస్తులు, బంగారం అమ్మి అప్పులు తీర్చినా, ఇంకా అప్పుల ఒత్తిడి నుంచి బయటపడలేకపోయాడు. ఈ ఆర్థిక సమస్యలతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయని సమాచారం. తండ్రి రైల్వే ఉద్యోగి కావడంతో ఆయన మరణానంతరం వచ్చిన ఉద్యోగాన్ని కూడా మోహన్ వదిలేశాడు. కుటుంబ పోషణ బాధ్యతను భార్య హరితే భుజాన వేసుకుని బ్యూటీ పార్లర్, టైలరింగ్ చేస్తూ కుటుంబాన్ని నడిపిస్తోంది. ఇటీవల చీటీ డబ్బులతో భర్తకు సిమెంట్ షాపు కూడా ప్రారంభించింది. అయినా మోహన్ తన వ్యసనాన్ని నియంత్రించుకోలేక చివరకు ఈ దారుణానికి పాల్పడ్డాడు. గురువారం ఐదు మృతదేహాలకు పోస్ట్ మార్టమ్ నిర్వహించి, స్వగ్రామంలో అంత్యక్రియలు జరిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# డాల్ఫిన్ల శబ్దాలకు అర్థాలు ఇవేనంటా..!



డాల్ఫిన్లు.. ఇవి సముద్ర జీవులు,చాలా తెలివైనవి. వీటికి కుతూహలం కూడా ఎక్కువే. ఇవి సముద్రాల్లో నౌకలు కనిపించగానే వాటివద్దకు వచ్చి సందడి చేస్తుంటాయి. కొన్నిసార్లు నౌకలతో పోటీపడుతున్నట్లుగా వాటి ముందుభాగంలో దూసుకెళుతుంటాయి. ఇవి కూడా మనుషుల్లాగే సామాజిక నైపుణ్యం కలిగినవి. మచ్చికైన మనుషులతో భావోద్వేగాలను కూడా పంచుకుంటాయి..! అయితే డాల్ఫిన్లు వివిధ రకాలైన వింత శబ్దాలతో సంభాషించుకుంటాయంటా. దానికోసం వివిధ రకాల క్లిక్‌లు, ఈలలు,శరీర భాషను ఉపయోగిస్తాయని పరిశోధకులు గుర్తించారు. వాటి సంభాషణల, ధ్వనులకు అర్థం ఏమై ఉంటుంది..? అనేది ఇప్పుడు తెలుసుకుందాం.

డాల్ఫిన్లు జంతువుల్లా అరుస్తాయి. పక్షుల్లా కూస్తాయి. మనుషుల్లా మూలుగుతాయి. ఈలలు వేస్తాయి. కిచకిచమంటాయి. పకపకమంటాయి. పెద్ద బుడగ పగిలినట్లుగా ధడేల్మంటాయి. భిన్న సామాజిక, పరిసర పరిస్థితులకు భిన్న శబ్దాలను చేస్తాయంటా. ముఖ్యంగా తల్లులు, పిల్లల మధ్య వ్యక్తిగత గుర్తింపు కోసం ఈలలు వేస్తాయి. ఘర్షణ పడుతున్నప్పుడు 'క్కే క్కే' మంటాయి. ప్రేమలో ఉన్నప్పుడు, సహజీవనం చేస్తున్నప్పుడు చేగోడీలు కొరికితే వచ్చే చప్పుడును చేస్తాయని పరిశోధకులు వెల్లడించారు.


ఈ శబ్దాలను విని ఫీడ్ చేసుకునేందుకు, ప్రతిస్పందన శబ్దాలు చేసేందుకు పిక్సెల్ 6 స్మార్ట్ ఫోన్‌లపై పనిచేసే 'డాల్ఫిన్ జెమ్మా'ను గూగుల్.. బహమాస్ ద్వీపంలో కలియ తిప్పుతోంది. డబ్ల్యు.డి.పి. నుంచి వచ్చిన డేటాతో ఆడియో సాంకేతికతను మిళితం చేయటం ద్వారా గూగుల్ డాల్ఫిన్ ఏఐ మోడల్.. జల గర్భంలోని డాల్ఫిన్ల శబ్దాలను డీకోడ్ చేస్తుంది. ఏప్రిల్ 14న 'జాతీయ డాల్ఫిన్ దినోత్సవం' నాడు, గూగుల్ తన డాల్ఫిన్ ఏఐ నమూనా పురోగతిని ప్రదర్శించింది. ఫలితం ఏంటంటే అది ఎంతో చక్కగా డాల్ఫిన్ స్వర నమూనాలను విశ్లేషిస్తోంది. నిజమైన డాల్ఫిన్ లాంటి శబ్దాలను సైతం తనే ఉత్పత్తి చేస్తోంది.

**డాల్ఫిన్ కమ్యూనికేషన్‌ను అర్థం చేసుకోవడంలో పరిశోధకులు గణనీయమైన పురోగతి సాధించినప్పటికీ, వాటి శబ్దాల వెనుక ఉన్న ఖచ్చితమైన అర్థాలను అర్థంచేసుకోవడం ఒక క్లిష్టమైన పనిగా మిగిలిపోయింది. డాల్ఫిన్ల స్వరాలు సందర్భాన్ని బట్టి ఉంటాయి. వాటి భాష మనం ప్రస్తుతం అర్థం చేసుకున్న దానికంటే చాలా సూక్ష్మంగా ఉండవచ్చు.**



# పుత్తడి పుట్టిందెక్కడ..?





బంగారం అంటే ఎవరికి ఇష్టం ఉండదు. ఉండాలే కానీ ఒళ్లంతా బంగారంతో నింపేసుకుంటారు. ఇక శుభకార్యాలప్పుడు అవే సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలుస్తాయి. రీసెంట్ గానే రూ.లక్షకు చేరువైన పసిడి ధర, వరుసగా పెరుగుతూ , తగ్గుతూ వస్తోంది. అయితే పసిడి పై సామాన్యులతో పాటు శాస్త్రవేత్తలు సైతం ప్రత్యేక ఆసక్తి చూపుతూ ఉంటారు. సామాన్యులు దీనిని కొనాలని ఆసక్తి చూపితే శాస్త్రవేత్తలు మాత్రం దీని పుట్టుపూర్వత్తరాలు తెలుసుకోవడానికి శోధిస్తుంటారు. అసలు బంగారం భూమిపైకి ఎలా వచ్చిందనే ప్రశ్నపై శాస్త్రవేత్తలు కొన్నేళ్లుగా పరిశోధనలు చేస్తున్నారు. తాజాగా ఓ అధ్యయనం దీనిపై క్లారిటీ ఇచ్చింది.

న్యూట్రాన్ నక్షత్రాలే పుత్తడికి పుట్టిల్లు అని సరికొత్త అధ్యయనం తెలిపింది. బంగారం, ఇతర విలువైన లోహాలు భూమి లోపల ఎలా ఏర్పడ్డాయనే దానిపై రకరకాల పరిశోధనలు, సిద్ధాంతాలు ఇప్పటికే మనకు అందుబాటులో ఉన్నాయి. అయితే డాక్టర్ క్రిస్ వోయిసీ నేతృత్వంలోని బృందం చేసిన తాజా అధ్యయనం ప్రకారం.. ఒక నక్షత్రం పేలిన సమయంలో జరిగితే పలు రసాయనిక, సౌరశక్తి మార్పుల క్రమంలో బంగారం సహా అనేక లోహాల మిశ్రమాలు ఏర్పడతాయి. ఉదాహరణకు.. ఏ నక్షత్రమైనా అపారమైన శక్తిని వెలుతురు, ఉష్ణశక్తి రూపంలో నిరంతరం విశ్వంలోకి వెదజల్లుతూనే ఉంటాడు. ఇలా నక్షత్రం తనలోని అపారమైన శక్తినంతా వెదజల్లాక గురుత్వాకర్షణ బలాలను కోల్పోతుంది. దీంతో ఎర్రరంగుకు మారి తుదకు పేలిపోతుంది.



దాన్ని సూపర్‌నోవా అంటారు. పేలిన నక్షత్రం న్యూట్రాన్ నక్షత్రంగా, లేదంటే బ్లాక్‌హోల్ (కృష్ణబిలం)గా రూపాంతరం చెందుతుంది. ఈ న్యూట్రాన్ నక్షత్ర ద్రవ్యరాశి అత్యంత ఎక్కువగా ఉంటుంది. ఈ స్థితిలో అది గురుత్వాకర్షణ శక్తిని తరంగాల రూపంలో విశ్వంలోకి వెదజల్లుతుంది. వాటితోపాటు 'గామా' కిరణాలను, అణు కేంద్రకాలను కూడా అతివేగంగా వెదజల్లుతుంది. దీన్ని ఆర్–ప్రాసెస్ అంటారు. బరువైన మూలకమైన బంగారం ఈ క్రమంలోనే జనించిందని అధ్యయనం విశ్లేషించింది. విశ్వంలోని ప్రాథమిక అంశాల పుట్టుక నిజంగా క్లిష్టతరమైన పజిల్ వంటిది. వాటి పుట్టుపూర్వోత్తరాలను మనం పూర్తిగా కనుక్కోలేం. రెండు న్యూట్రాన్ నక్షత్రాలు ఢీకొంటే బంగారం పుట్టిందని గతంలో భావించేవారు. కానీ అత్యంత శక్తివంతమైన మ్యాగ్నెటార్ (న్యూట్రాన్ నక్షత్రం) నుంచి కూడా బంగారం పుడుతోందని అధ్యయనంలో తేలింది'' అని కొలంబియా వర్సిటీ ఫిజిక్స్ డాక్టోరల్ విద్యారిథ, పరిశోధన ముఖ్య రచయిత అనిరుధ్ పటేల్ చెప్పారు.

# వాటర్ యాపిల్స్ బెనిఫిట్స్ వేరు



..దీన్నే రోజ్ యాపిల్ లేదా వ్యాక్స్ యాపిల్ అని కూడా పిలుస్తారు. ఒకప్పుడు ఇవి కేవలం విదేశాల నుంచి మాత్రమే దిగుమతి అయ్యేవి. కానీ ఇప్పుడు మన దగ్గర కూడా ఈ పండ్లను పండిస్తున్నారు. వాటర్ యాపిల్ పేరుకు తగినట్లుగానే 90 శాతం మేర నీటిని కలిగి ఉంటుంది. ఇవి పండనప్పుడు ఆకుపచ్చగా, బాగా పండినవి పింక్ రంగులో ఉంటాయి. ఈ పండ్లు కాస్త చప్పగా ఉంటాయి. కానీ ఇవి అందించే ఆరోగ్య ప్రయోజనాలు అద్భుతమనే చెప్పాలి. వాటర్ యాపిల్స్‌ను తినడం వల్ల శరీరానికి నీరు లభించడమే కాదు, అనేక రకాల విటమిన్లు, మినరల్స్‌ను కూడా పొందవచ్చు. ఈ పండ్లలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. వాటర్ యాపిల్స్‌ను తినడం వల్ల శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. దీంతో డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరంలోని వేడి తగ్గిపోతుంది.వాటర్ యాపిల్‌లో విటమిన్లు సి, ఎ, ఇ, బి1, బి2, బి3 సమృద్ధిగా ఉంటాయి. అలాగే పొటాషియం, క్యాల్షియం, మెగ్నిషియం, ఐరన్, జింక్, కాపర్, మాంగనీస్ కూడా అధికంగా లభిస్తాయి. వాటర్ యాపిల్స్‌లో ఉండే విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది తెల్ల రక్త కణాలు పెరిగేలా చేస్తుంది. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగాలను తగ్గిస్తుంది. వాటర్ యాపిల్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియాను పెంచుతుంది. ప్రీ బయోటిక్ ఆహారంగా ఈ పండ్లు పనిచేస్తాయి. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉండేలా చూస్తాయి. దీంతో జీర్ణ వ్యవస్థలో ఆహారం కూడా సులభంగా కదులుతుంది. అలాగే మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది.



The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY editor BADHE JAYASHREE.